


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 7 జూన్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 188
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. పాడ్యమి సా.4.54, మృగశిర రా.8.18, వర్జ్యం తె.4.43 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.58 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.18 వరకు

## రాష్ట్రంలో హింసపై గవర్నర్‌కు ఫిర్యాదు



- సంబంధిత వీడియోలు గవర్నర్‌కు అందించిన వైసిపి
- అధికారం చేపట్టక ముందే దాడులు చేస్తున్న టిడిపి శ్రేణులు
- వాస్తవ వీడియోలు చూసి గవర్నర్ ఆశ్చర్య పోయారు
- వైసిపి నేతలు పేర్ని నాని , అంబటి రాంబాబు

వివరాలు-3లో

### మోడీ, షా నేతృత్వంలో
# మార్కెట్ స్కామ్

● రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు ● మార్కెట్ల పతనం అతిపెద్ద కుంభకోణం ● ఫేక్ ఎగ్జిట్ పోల్స్‌తో జూన్ 3న స్టాక్ మార్కెట్లు భారీగా లాభం ● ఫలితాల రోజున రూ.30 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరి ● రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

*తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలం పుంజుకుంది. అంతేకాదు కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి సైతం గట్టి పోటీ ఇచ్చింది. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలకు గెలుచుకుంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ ప్రతిపక్ష హోదా లభించినట్లు అయింది.*


6లో

## వచ్చే రెండు రోజులు తెలంగాణలో వర్షాలు


7లో

● చురుగ్గా కదులుతున్న నైరుతి రుతపవనాలు ● పలు చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### 12న ఏపీ సీఎంగా బాబు
# ప్రమాణస్వీకారం

- 11 న టీడీఎల్పీ సమావేశం
- ప్రాథమికంగా అనుకున్న 9వ తేదీ మార్పు


2లో

*జూన్ 11వ తేదీన తెలుగుదేశం ఎమ్మెల్యేలు భేటీ కానున్నారు. ఇందులో ఆ పార్టీ పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. అనంతరం ఆ నివేదికను రాష్ట్ర గవర్నర్ కు పంపనున్నారు. అమరావతి వేదికగా 12వ తేదీన ప్రమాణస్వీకారం జరిగే అవకాశం ఉంది.*



ప్రధాని మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జూన్ 9 సాయంత్రం 6 గంటలకు జరగవచ్చు. ఈరోజు సాయంత్రం 4.30 గంటలకు కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల జాబితాను సమర్పించేందుకు భారత ఎన్నికల సంఘం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలవడానికి సిద్ధంగా ఉంది. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌ఘాట్‌ను సందర్శించాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా, పార్టీని నడిపించేందుకు ఢిల్లీలో బుధవారం జరిగిన కీలక సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీని ఎన్డీయే సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంకీర్ణ నాయకుడిగా పిఎం మోడీని నియమించే తీర్మానంపై ఎన్‌డిఎ పార్టీలు సంతకం చేశాయి. ఇందులో జెడియు నితీష్ కుమార్ మరియు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారు.

### ముచ్చటగా మూడోసారి
# మోడీనే ప్రధాని

● ముహూర్తం ఫిక్స్ ● జూన్ 9 సాయంత్రం 6 గంటలకు జరిగే అవకాశం ● ముఖ్య అతిథులుగా శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ● నేడు ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్

*తొలుత జూన్ 8న ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవం జరగనుందని , ఇప్పుడు జూన్ 9న సాయంత్రం 6 గంటలకు జరగవచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే, ఈవెంట్ కోసం కొత్త తేదీ మరియు సమయాన్ని ధృవీకరించడానికి అధికారిక నిర్ధారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. బుధవారం, ప్రధాని మోదీ తన రాజీనామాను సమర్పించి, తన ప్రమాణ స్వీకారానికి సన్నాహకంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన లేఖను అందజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తన పాత్రలో కొనసాగాలని అభ్యర్థించగా, ప్రధానమంత్రి పదవికి మరియు మంత్రి మండలి పదవికి ఆయన చేసిన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.*

6లో

## నేను మారిపోయాను

● ఇక ఆ తప్పు అస్సలు చేయను ● చంద్రబాబు ఇంట్రస్టింగ్ కామెంట్స్ ● కొత్తగా ఎన్నికైన ఎంపీలకు పలు సూచనలు ● రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైసీపీ ఎంపీలు ● జగన్ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు ● అలా ఉండకూడదనే వారి చర్చలే మనకు సూచనలు

వివరాలు-3లో



అంతా ఇంతే!




ఆఫీసుకు తాళం వేస్తే పార్టీకే అనుకుంటున్నారు

# కలిసి పనిచేద్దాం

● చంద్రబాబు నాయుడికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ● గురుతుల్యులకు అభినందనలంటూ మాటా మంతి ● రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్ష ● 12 ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న టీడీపీ


2లో

*ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ సాధించి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని కోరారు.*

## మంగళగిరిని నంబర్1గా చేస్తా

● నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ● భార్య నారా బ్రాహ్మణితో కలిసి వెళ్లిన లోకేశ్ ● ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దంపతులు

*నరసింహ స్వామి చల్లని ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ 1గా నిలబెడతానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గురువారం ఆయన తన భార్య నారా బ్రాహ్మణితో కలిసి మంగళగిరిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు కూడా పాల్గొన్నాయి.*


వివరాలు-2లో



# మంగళగిరిని నంబర్1గా చేస్తా

- నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
- భార్య నారా బ్రాహ్మణితో కలిసి వెళ్లిన లోకేశ్
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దంపతులు

మంగళగిరి... నరసింహ స్వామి చల్లని ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ 1గా నిలబెడతానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గురువారం ఆయన తన భార్య నారా బ్రాహ్మణితో కలిసి మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు కూడా పాల్గొన్నాయి.

కాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో రికార్డు స్థాయి మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. మంగళగిరిలో 72 ఏళ్ల ఎన్నికల చరిత్రలో తిరుగులేని మెజారిటీ సాధించారు.

తన ప్రత్యర్థి మురుగుడు లావణ్యపై ఏకంగా 91,413 ఓట్ల మెజారిటీతో గెలిచారు. దీంతో 1952లో మంగళగిరి నియోజకవర్గానికి జరిగిన తొలి ఎన్నిక నాటి నుంచి ఇప్పటివరకూ అత్యధిక మెజారిటీ సాధించిన ఎమ్మెల్యేగా ఆయన నిలిచారు.

# స్టాక్ మార్కెట్ స్కామ్‌లో మోడీ, షా




- రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- మార్కెట్ల పతనం అతిపెద్ద కుంభకోణం
- ఫేక్ ఎగ్జిట్ పోల్స్‌తో జూన్ 3న స్టాక్ మార్కెట్లు భారీగా లాభం
- ఫలితాల రోజున రూ.30 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరి
- రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: ఎన్నికల ఫలితాల రోజు స్టాక్ మార్కెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని భారీ నష్టాలను మూటగట్టుకుంది. దీంతో సుమారు రూ.30 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది. ఈ ఉదంతంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దీన్ని అతిపెద్ద స్టాక్ మార్కెట్ స్కామ్‌గా అభివర్ణించారు. ఇందులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పాత్ర ఉందని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఫేక్ ఎగ్జిట్ పోల్స్‌తో జూన్ 3న స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయని, ఎన్నికల ఫలితాల రోజు (జూన్ 4న) భారీగా నష్టపోయాయని రాహుల్‌గాంధీ అన్నారు. దీనివల్ల రిటైల్ ఇన్వెస్టర్లు సుమారు రూ.30 లక్షల కోట్లు కోల్పోయారన్నారు. ఇదో పెద్ద స్కామ్‌గా అభివర్ణించారు. ఎన్నికల సమయంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ల గురించి మాట్లాడారని గుర్తు చేశారు. జూన్ 4న స్టాక్ మార్కెట్లు దూసుకెళ్తాయంటూ అసలు మోదీ, అమిత్ షా మదుపర్లకు పెట్టుబడి సలహాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ తప్పని వారికి ముందే తెలుసని వ్యాఖ్యానించారు.

ఎగ్జిట్ పోల్స్ ముందురోజు భారీ స్థాయిలో లావాదేవీలు ఎలా జరిగాయంటూ లావాదేవీల పట్టికను విలేకరుల సమావేశంలో రాహుల్ ప్రదర్శించారు. ఆ రోజు లావాదేవీల్లో పాల్గొన్నదెవరు? అంతిమంగా లబ్ధి పొందిందెవరు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దీన్ని కొందరు విదేశీ మదుపరులు సద్వినియోగం చేసుకున్నారన్నారని వ్యాఖ్యానించారు. రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా నష్టపోగా.. కొందరు ఎంపిక చేసిన వ్యక్తులు మాత్రం లాభపడ్డారని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోదీ, షాకు ఈ కుంభకోణంలో ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించారు. వీరితో పాటు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన సంస్థలు, విదేశీ వ్యక్తుల పాత్రనూ నిగ్గు తేల్చాలని, దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని రాహుల్ డిమాండ్ చేశారు.

***ఓటమిని జీర్ణించుకోలేకే..: భాజపా***

స్టాక్ మార్కెట్ గురించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారతీయ జనతా పార్టీ ఖండించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేకే రాహుల్ గాంధీ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆ పార్టీ సీనియర్ నేత పీయూష్ గోయల్ ఆరోపించారు. భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపాలని ఓ వైపు మోదీ చూస్తుంటే.. మరోవైపు మదుపర్లను రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని దుయ్యబట్టారు.

# మూడోసారి ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం



- ముహూర్తం ఫిక్స్
- జూన్ 9 సాయంత్రం 6 గంటలకు జరిగే అవకాశం
- ముఖ్య అతిధులుగా శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా
- నేడు ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్

అమరావతి.. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జూన్ 9 సాయంత్రం 6 గంటలకు జరగవచ్చు. ఈరోజు సాయంత్రం 4.30 గంటలకు కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల జాబితాను సమర్పించేందుకు భారత ఎన్నికల సంఘం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవడానికి సిద్ధంగా ఉంది. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌ఘాట్‌ను సందర్శించాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా, పార్టీని నడిపించేందుకు ఢిల్లీలో బుధవారం జరిగిన కీలక సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీని ఎన్డీయే సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంకీర్ణ నాయకుడిగా పిఎం మోదీని నియమించే తీర్మానంపై ఎన్‌డిఎ పార్టీలు సంతకం చేశాయి, ఇందులో జెడియు నితీష్ కుమార్ మరియు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారు. జూన్ 7న జరిగే సమావేశంలో ప్రధాని మోదీని అధికారికంగా తమ నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత, ఎన్డీయే ఎంపీలు తమ మద్దతు లేఖలను రాష్ట్రపతికి అందజేస్తారు. మూలాధారాల ప్రకారం, జూన్ 8న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇంకా, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరియు జెడియు నాయకుడు నితీష్ కుమార్ ప్రతిపక్షంలోకి ఫిరాయించే ఊహాగానాలను తిప్పికొట్టారు, ఎన్‌డిఏ కి తమ విధేయతను నొక్కి చెప్పారు. దీనికి విరుద్ధంగా, బిజేపీ పాలనకు వ్యతిరేకంగా తమ ప్రతిఘటనను కొనసాగించాలని మరియు బిజెపి పాలనను నివారించాలనే ప్రజల కోరికను గౌరవించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేస్తూ, భారతదేశ కూటమి సమావేశమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే భారత కూటమిలో చేరాలని రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా ఉన్న పార్టీలకు ఆహ్వానాలు పంపారు. తొలుత జూన్ 8న ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవం జరగనుందని , ఇప్పుడు జూన్ 9న సాయంత్రం 6 గంటలకు జరగవచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే, ఈవెంట్ కోసం కొత్త తేదీ మరియు సమయాన్ని ధృవీకరించడానికి అధికారిక నిర్ధారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. బుధవారం, ప్రధాని మోదీ తన రాజీనామాను సమర్పించి, తన ప్రమాణ స్వీకారానికి సన్నాహకంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన లేఖను అందజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తన పాత్రలో కొనసాగాలని అభ్యర్థించగా, ప్రధానమంత్రి పదవికి మరియు మంత్రి మండలి పదవికి ఆయన చేసిన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. కాగా, తన ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. ఇద్దరు నాయకులు ఆహ్వానాన్ని దయతో అంగీకరించారు, ఇది పొరుగు దేశాలతో భారతదేశం యొక్క దౌత్య ప్రయత్నాలలో కొత్త దశను సూచిస్తుంది. ప్రాంతీయ నేతలకు ఆహ్వానాలు పంపడం ప్రధాని మోదీకి కొత్తేమీ కాదు. అతని మొదటి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా 2014లో, సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించారు. రెండవసారి ప్రధానిగా 2019లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో మారిషస్ మరియు కిర్గిజ్‌స్థాన్‌తో పాటు బిమ్స్‌టెక్ దేశాల నాయకులు కూడా ఆహ్వానాన్ని అందుకున్నారు. ఈ వేడుకకు ఇతర నేతలకు ఆహ్వానం అందుతుందనే ఊహాగానాలు జోరందుకున్నాయి. గల్ఫ్ మరియు మధ్య ఆసియా దేశాలతో సహా ఇతర ప్రాంతీయ దేశాల నుండి నాయకులను ఆహ్వానించే అవకాశాన్ని అధికారులు తోసిపుచ్చనప్పటికీ, వారి హాజరును ధృవీకరించాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తారని భావించిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత చంద్రబాబు నాయుడు ఇప్పుడు జూన్ 12న ప్రమాణస్వీకారం చేస్తారని గతంలో వార్తలు వచ్చాయి. ఈ తేదీ మార్పు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారానికి కారణమైంది. శనివారం (జూన్ 8) జరగాలని ముందుగా ఊహించిన వేడుక.

# పిన్నెల్లి అరెస్ట్‌కు రంగం సిద్ధం



మాచర్ల... మాచర్ల మాజీ వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. న్యాయస్థానం ఇచ్చిన గడువు ఇవాళ్టితో ముగియడంతో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రం ఈవిఎం ల ధ్వంసం కేసుతో సహా మూడు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో అరెస్టును తప్పించుకునేందుకు పిన్నెల్లి... న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. పోలింగ్ ఘర్షణలు, దాడుల కేసుల్లో అరెస్టుకు భయపడిన పిన్నెల్లి సోదరులు.... గతంలో పోలీసులు కళ్లు గప్పి పారిపోయిన నేపథ్యంలో... ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్పీ ఆదేశాలతో ఆయన ఇంటి చుట్టూ పోలీసులు మఫ్టీలో పహారా కాస్తున్నారు. దాదాపు 15 ఏళ్లుగా అవినీతి, అక్రమాలు, అరాచకాలకు నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చిన మాచర్ల మారీచుడు మాజీ వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు ఇవాళ అరెస్టు చేసే అవకాశం ఉంది. పాల్వాయి గేట్ లో ఈవిఎం ధ్వంసంతో పాటు, మూడు హత్యాయత్నం కేసుల్లో పిన్నెల్లిని అదుపులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మాచర్ల నియోజకవర్గంలో పోలింగ్ రోజు పిన్నెల్లి సోదరులు అనేక అరాచకాలకు, దాడులకు పాల్పడ్డారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డే స్వయంగా ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో... సిట్ విచారణలో వెలుగుచూడటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పోలింగ్ అనంతరం కూడా నియోజకవర్గంలో పిన్నెల్లి, ఆయన అనుచరులు తెదేపా శ్రేణులపై దాడులకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదుతో తీవ్రంగా స్పందించిన ఎన్నికల కమిషన్... పిన్నెల్లి అరెస్టుకు ఆదేశించింది. దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ వేసి ముందస్తు బెయిల్ పొందారు. 6వ తేదీ వరకూ పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పుపై పిన్నెల్లి బాధితుడు నంబూరు శేషగిరిరావు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా... హైకోర్టు తీర్పుతో విభేధిస్తూ పిన్నెల్లి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లవద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 6న హైకోర్టు... పిన్నెల్లి కేసును విచారించి, పరిష్కరించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన గడువు ఇవాళ్టితో ముగియనున్న నేపథ్యంలో పిన్నెల్లి అరెస్టు మీద రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం పిన్నెల్లి నరసరావుపేటలోని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో ఉండటంతో... ఆ ఇంటి బయట పోలీసులు పెద్ద సంఖ్యలో మొహరించారు. మఫ్టీలో పోలీసులు పహారా కాస్తున్నారు. మరోసారి పిన్నెల్లి తప్పించుకోకుండా ఉండేందుకు ఇంటి వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. పోలింగ్, ఆ తరువాత జరిగిన ఘటనలతో పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కూడా పల్నాడు ప్రాంతమంతా హై అలెర్ట్ కొనసాగుతోంది. వ్యాపార దుకాణాలను మూసివేస్తున్నారు. దీంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ ఇక ఖాయమని పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది.

# కలిసి పనిచేద్దాం



- చంద్రబాబు నాయుడికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్
- గురుతుల్యులకు అభినందనలంటూ మాటా మంతి
- రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్ష
- 12 ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న టీడీపీ

హైదరాబాద్ : ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ సాధించి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని కోరారు. విభజన చట్టానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు.

కాగా.. ఈ నెల11న టీడీపీఎల్పీ సమావేశం జరగనుంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి చంద్రబాబునాయుడిని టీడీఎల్పీ నేతగా ఎన్నుకోనున్నారు. ఈ నెల 12న చంద్రబాబు నాయుడు అమరావతిలో ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జేపీ నడ్డా ఇంటిలో టీడీపీ, జేడీయూకి ఇచ్చే మంత్రుల శాఖలపై చర్చ జరిగింది. ప్రస్తుతం మోదీ మంత్రివర్గ కూర్పుపైనే ఉత్కంఠ నెలకొంది. టీడీపీ డిమాండ్ చేసిన మంత్రి పదవులను బీజేపీ ఇస్తుందా లేదా అన్నదానిపై ఆసక్తి నెలకొంది. బీజేపీ కీలక శాఖలను తమ వద్దే అట్టిపెట్టుకోనున్నట్లు సమాచారం. హోం, రక్షణ, విదేశాంగ, ఆర్థిక, రోడ్లు, రైల్వే, మౌలిక వసతుల శాఖలతో పాటు సంక్షేమ శాఖ, స్పీకర్ పదవిని కూడా బీజేపీ తన వద్దే ఉంచుకుని.. డిప్యూటీ స్పీకర్ పదవి, పౌర విమానయాన, ఉక్కుశాఖలను టీడీపీకి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే జేడీయూకి గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల్ని, శివసేనకు భారీ పరిశ్రమల శాఖ, జేడీఎస్ కు వ్యవసాయశాఖ కేటాయించే యోచనలో ఉన్నట్లు సమాచార

# రాష్ట్రానికి కేంద్రం మద్దతు అవసరం

- తెలుగు ప్రజల్లో ఉన్న కసి భారీ విజయానికి కారణమని టీడీపీ ఎంపీలు వ్యాఖ్య
- ఎన్నికలకు ముందు నుంచి ఎన్డీయే కూటమితో ప్రయాణిస్తున్నామన్న ఎంపీలు
- ఎన్డీయే కూటమికే సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టీకరణ



అమరావతి... నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల కృషి వల్లే ఏపీలో ఎన్డీయే కూటమికి భారీ విజయం దక్కిందని తెలుగుదేశం పార్టీ ఎంపీలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. భేటీ అనంతరం టీడీపీ నుంచి గెలిచిన ఎంపీలు మాట్లాడుతూ... తెలుగు ప్రజల్లో ఉన్న కసి తమ కూటమి భారీ విజయానికి కారణమైందన్నారు. ఎన్నికలకు ముందు నుంచి ఎన్డీయే కూటమితో ప్రయాణిస్తున్నామని తెలిపారు. ఎన్డీయే కూటమికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు కావాలన్నారు.

# ఢిల్లీకి వెళ్లిన బాబు



విజయవాడ: తెదేపా అధినేత చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ బయల్దేరారు. తన పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టేలా ట్రాఫిక్ ఆపవద్దని నిన్నే అధికారులకు స్పష్టం చేశారు. చంద్రబాబు ఆదేశాలను ఆయన భద్రతా సిబ్బంది గుంటూరు, విజయవాడ పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశారు. గురువారం రాత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లే ముందు పోలీసులు మరోసారి ట్రాఫిక్ ఆపారు. దీంతో పోలీసుల తీరుపై తెదేపా అధినేత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సేవకులుగా పోలీసులు మారాలంటూ చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఆయనతో పాటు తెలుగుదేశం ఎంపీలు కూడా ఢిల్లీ బయల్దేరారు. శుక్రవారం ఎన్డీయే పక్షాల భేటీకి ఎంపీలతో కలిసి చంద్రబాబు పాల్గొననున్నారు.

# నారా లోకేశ్‌కు అభినందనల వెల్లువ



అమరావతి: మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను గురువారం పలువురు నేతలు అభినందించారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి.. ఘన విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ కూడా అచ్చెన్నాయుడిని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ముఖ్య నాయకులు యువనేతకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజార్టీతో చరిత్రను తిరగరాసినందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కష్టపడి పార్టీని గెలిపించిన నాయకులు, కార్యకర్తలను లోకేశ్ అభినందించారు.

# సీఎస్, ఆర్థిక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీపై ఫిర్యాదు

అమరావతి: సీఎస్ జవహర్ రెడ్డి, ఆర్థిక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రావత్, ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణపై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా.. ఏసీబీ , విజిలెన్స్ డీజీలకు ఫిర్యాదు చేసింది. బిల్లులు చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. బిల్లుల చెల్లింపులో ఫిఫో పద్ధతిని పాటించకుండా తమకు ఇష్టం వచ్చిన వారికి చెల్లించారని అసోసియేషన్ ఆరోపించింది. 2019 నుంచి 2024వరకు చెల్లింపులపై దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆర్అండ్బీ కేంద్రం నుంచి వచ్చిన ఇతర గ్రాంట్లలో కూడా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అసోసియేషన్ కోరింది.

## 12న ఏపీ సీఎంగా బాబు

# ప్రమాణస్వీకారం



అమరావతి.. జూన్ 11వ తేదీన తెలుగుదేశం ఎమ్మెల్యేలు భేటీ కానున్నారు. ఇందులో ఆ పార్టీ పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. అనంతరం ఆ నివేదికను రాష్ట్ర గవర్నర్ కు పంపనున్నారు. అమరావతి వేదికగా 12వ తేదీన ప్రమాణస్వీకారం జరిగే అవకాశం ఉంది. జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. దీంతో ముందుగా నిర్ణయించిన తేదీని టీడీపీ వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే జూన్ 12వ తేదీని ఫిక్స్ చేశారని తెలిసింది. ఈ కార్యక్రమానికి మోదీతో పాటు పలువురు ఎన్డీయే ముఖ్య నేతలు హాజరయ్యే అవకాశం ఉంది.

# అట్లాంటాలో విజయ వేడుకలు



అట్లాంటా.. దిక్కులు పిక్కటిల్లే విజయాన్ని అందించిన ఆంధ్రా ప్రజల తీర్పుతో , అట్లాంట తెలుగుదేశ ఆడపడుచులు, వీర మహిళలు సంబరాలు అంబరాన్ని అంటేలా చేసుకున్నారు. భారత దేశంలో ముఖ్యంగా ఏపీ లో జరిగే ఏ విషయాన్ని అయినా సునిశితంగా పరిశీలిస్తూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహాయం చేయటానికి ముందుండే ప్రవాసాంధ్రులలో ముఖ్యులు అట్లాంటా తెలుగు ప్రజలు, ఈ ఎలక్షన్స్ లో కూడా ముఖ్య భూమిక పోషించారు. దాని ఫలితంగా లభించిన విజయాన్ని ఆస్వాదించటానికి నారీ శక్తి కదిలింది. అట్లాంటాలో ఏ కార్యక్రమం జరిగినా ముందుండి ప్రోత్సహించే సంక్రాంతి రెస్టారంట్ యాజమాన్యం , కాట్రగడ్డ కవిత , నిమ్మగడ్డ శ్రీనివాస్ ఈ ఈవెంట్ కి , సకల సదుపాయాలు అందించారు. డెసిషన్ తో మహిళలందరిని ఒక తాటి మీదకు తీసుకు వచ్చి, వారి ఆనందాన్ని అందరితో పంచుకోవటానికి భాగస్వాములైన కాకాని మాధవి, కాట్రగడ్డ కవిత, ఆలూరి ఉష, వీరిశెట్టి వేద, ఆలోకం సుజాత తదితరులను విచ్చేసిన వారందరు అభినందించారు. కార్యక్రమ నిర్వహణ భాద్యత తీసుకున్న ఆలోకం సుజాత నందమూరి తారక రామారావు గారి ప్రతిమ ముందు విజయ దీపారాధన చేయటానికి పెద్దల్ని ఆహ్వానించారు. ఐదు సంవత్సరాలుగా గూడు కట్టిన బాధ, అవమానం , నిర్వీర్యమైపోతున్న రాష్ట్రాన్ని నిశ్చేష్టులై చూసిన తరువాత వచ్చిన విజయం తాలూకా ఆనందం ప్రతి ఒక్కరి మోములో తొణికిసలాడింది. ఎట్టకేలకు రాష్ట్రం మళ్ళీ భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ , ప్రజాహితమైన సంక్షేమాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకు పోయే నైపుణ్యం , పరిపాలనా దక్షత ఉన్న నాయకుడి చేతుల్లోకి మళ్ళీ రావటంతో ఊపిరి పీల్చుకుంటూ ఆనందం తో వుంతలు తొక్కిన తీరు పండుగ వాతావరణాన్ని మించి కనిపించింది.

ఈ సందర్భంగా అట్లాంటా వాసి ఐన వెనిగండ్ల రాము గారి విజయం(గుడివాడ ) గురించి, వారి తో తమకున్న అనుబంధం గురించి ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. అంతేకాక పలువురు వారి వారి స్వానుభవాలని అందరితో పంచుకున్నారు. తెలుగుదేశం పార్టీ పంచుమర్తి అనురాధ వీడియో కాల్ లోకి వచ్చి రాష్ట్ర రాజకీయాలలో ప్రవాసాంధ్రుల పాత్రను కొనియాడారు. తరువాత రాష్ట్రాభివృద్ధికి వారి ముందున్న ప్రణాళిక గురించి కొద్ది సేపు వివరించారు. చివరిగా టీడీపీ , జనసేన , బీజేపీ (మహాకూటమి) కేకులు కోసి ఒకరికొకరు పంచుకుని, ఆనంద నృత్యాలతో ప్రాంగణాన్ని దద్దరిల్లింప చేసి , ఇటువంటి నారీ శక్తి ని ప్రదర్శించే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకున్నారు.

# సంక్షేమంపై కుట్ర

● కార్యకర్తలకు గౌరవం ఇవ్వలేదు ● వలంటీర్ల వల్లే ఓడిపోయాం ● మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం : ఏపీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం చవిచూసింది. 2019 ఎన్నికలు రివర్స్ అయ్యాయి. కేవలం ఐదేళ్లనే వైసీపీకి దారుణమైన ఓటమి ఎదురైంది. అయితే ఈ ఓటమి పై వైసీపీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వలం టీర్ల వల్లే ఓడిపోయామని కొంతమంది నేతలు అంటుండగా.. మరికొంత మంది అధికారుల తీరు వల్ల ఓడిపోయామని అంటున్నారు. ట్యాపరింగ్ ఆరోపణలు చేస్తున్నారని, సంక్షేమంపై కుట్ర జరిగిందని ఇంకొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే వలంటీర్ల వ్యవస్థ ఓటమికి కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. వలంటీర్ల వ్యవస్థ వల్లే వైసీపీ ఓడిందని గుడివాడ అమర్నాథ్ మీడియాతో చెప్పారు. ఈ వ్యవస్థతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రజలు దూరమయ్యారని, అందుకే ఈ పరిస్థితి ఎదురైందని చెప్పుకొచ్చారు. గతంలో ప్రభుత్వం నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేవారని, వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు నాయకులు దూరమయ్యారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. విశాఖ విషయానికొస్తే.. ఇక్కడి ప్రజలకు అండగా ఉంటామన్నారు. అలాగే రామయ్యపట్నం, మూలపేట, మచిలీపట్నం పోర్టు పనులు చివరి దశకు వచ్చాయని, భోగాపురం ఎయిర్ పోర్టు పనులు కొత్త ప్రభుత్వం పూర్తి చేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

**కార్యకర్తలకు గౌరవం ఇవ్వలేదు :** వైసీపీ కార్యకర్తలకు గౌరవం ఇవ్వకపోవడంతోనే వైసీపీ ఓడిపోయిందని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న సమయంలో, మంత్రి హోదాలో ప్రచారం చేసే సమయంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న సమయంలో ఈ లోపం బయటపడిందన్నారు. వైసీపీ అధినేత జగన్ నిర్ణయాలు, వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులతో వైసీపీ కార్యకర్తలకు గౌరవం ఇవ్వలేదనే అభిప్రాయం నా వ్యక్తిగతంగా ఈ లోపం కనిపించిందన్నారు.





# తెదేపా ఎంపీలతో అధినేత చంద్రబాబు భేటీ

● ఇక ఆ తప్పు అస్సలు చేయను ● చంద్రబాబు ఇంట్రస్టింగ్ కామెంట్స్
● కొత్తగా ఎన్నికైన ఎంపీలకు పలు సూచనలు ● రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైసీపీ ఎంపీలు
● జగన్ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు ● అలా ఉండకూడదనే వారి చర్యలే మనకు సూచనలు

అమరావతి, జూన్ 06: తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావే శంలో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు పార్టీ అధినేత చంద్రబాబు కీలక సూచ నలు చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎలా వ్యవహరించాలనే దానిపై గురు వారం నాడు ఎంపీలతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ భేటీలో చంద్ర బాబు కీలక కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశం లో ఎగరొద్దని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైసీపీ ఎంపీలు.. జగన్ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు చేశారన్నారు. కానీ, మన కర్తవ్యం వేరు అని టీడీపీ ఎంపీలకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలని ఎంపీకు సూచించారు. అందుకు తగ్గట్లుగానే పార్లమెంట్లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలని.. ఆ తరువాతే మనం అని చంద్రబాబు అన్నారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా.. ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు చంద్రబాబు. పదువులు శాశ్వతం అని ఎవరూ అనుకోవద్దని హెచ్చరిం చారు. ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించా మని.. ఆయన వచ్చేందుకు సానుకూలంగా స్పందించారన్నారు. కాగా, ఎంపీల సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి మీరు మారిన చంద్రబాబును చూస్తారని అన్నారు. బ్యూరో క్రాట్ల పాలన ఎంతమాత్రం ఇక ఉండదన్నారు. చంద్రబాబు మారరు అనే అపవాదు నా మీద ఉంది. ఇకముందు అలా ఉండదు. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలు అందరు తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా పక్కకు వచ్చి మాట్లాడి వెళ్తాను. టీడీపీ కార్యకర్తలు, నేతలు ఈ ఐదు సంవత్సరాల నా కోసం ప్రాణాలు ఇచ్చారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ వత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకనుంచి ప్రతి అంశం నేను వింటాను.. నేనే చూస్తాను. ఇక ముందు రాజకీయ పరిపాలన ఉంటుంది.

అందరూ కలిసి పని చేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా కలిసి పనిచేయాలి. ఎవరి బౌండరీలు ఏమిటో నేను స్పష్టంగా చెవుతాను. అంద రు ఎవరు పరిధిలో వారు పని చేయాలి. అందరం కలిసి కార్యకర్తలు, నేత లకు న్యాయం చేయాలి. ఈ ఐదు సంవత్సరాలు కార్యకర్తలు, నేతలు పడిన ఇబ్బందులు నాకు చాలా మనోవేదన కలిగించాయి. వారి కష్టం, వారి త్యాగం, కృషి వలనే ఈ రోజు పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నెల 12వ తేదిన ప్రమాణ స్వీకారం చేస్తాను. ఈ సారి ఎన్నికైన ఎంపీల టీమ్ చాలా బాగుంది. గతంలో ఎర్రంనాయుడు ఉన్నప్పుడు ఇటువంటి టీమ్ ఉంది. ఈ టీమ్ ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం బాగా పని చేయా లి. అని చంద్రబాబు అన్నారు. అందుబాటులోని లేని వారు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచినందుకు వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రివర్గ కూర్పు.. తెదేపాకు ఉన్న ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. మరోవైవు పార్టీ ఎంపీలతో చంద్రబాబు శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి వారితో కలిసి హాజరుకానున్నారు.



ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైకాపా ఎంపీలు జగన్ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్న చంద్రబాబు.. అందుకు తగ్గట్టుగానే పార్లమెంట్లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలి, ఆ తర్వాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుంది అని గుర్తించాలన్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరూ అనుకోవద్దని అన్నారు. సీఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించానని, వచ్చేందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

# షర్మిల పార్టీ ఫండ్ దాచుకుంది

● పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక ఆరోపణలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో వివాదాలు ప్రారంభ మయ్యాయి. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ చీఫ్ షర్మిలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. షర్మిల కాంగ్రెస్ను భ్రష్టు పట్టించిందని వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మండిపడ్డారు. రాహుల్ గాంధీకి విలువ ఇచ్చి షర్మిలను ఏమీ అనకుండా వదిలేశామన్నారు. కక్షపూరిత చర్యల కోసమే షర్మిల ఏపీకి వచ్చిందా అని పద్మశ్రీ ప్రశ్నించారు. పార్టీ ఇచ్చిన ఫండ్ దాచుకుని షర్మిల అభ్యర్థుల్ని గాలికి వదిలేసింది. షర్మిల క్యాడర్ను గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమ య్యానని. పీసీసీ ప్రెసిడెంట్గా పనిచేసిన షర్మిల నైతిక బాధ్యతగా తన పద వికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ అభ్యర్థులకు కనీసం జెండాలు కూడా అందించలేదు. రాహుల్ గాంధీ ధైర్యంగా మోదీకి ఎదురు గా నిలబడ్డారని అన్నారు. సీనియర్లను స్క్రాప్ కింద జమకట్టి షర్మిల ఇష్టం వచ్చినట్టు వ్యవహరించారు. కార్యకర్తలకు కనీసం అండగా నిలబడలేదు. కనీసం ఏ ఒక్క సీనియర్ నాయకులు మాట్లాడే పరిస్థితి లేదు ఇంచార్జ్ మనిక్కం టాగోర్ కూడా అంతేగా ఉన్నారన్నారు. ఎన్నికలకు రాష్ట్ర పర్య టన కూడా చేయలేదు, రాహుల్ గాంధీ వచ్చిన రోజు మినహా ఏ రోజు రాష్ట్రానికి రాలేదు. షర్మిల వ్యవహారంపై ఢిల్లీలో తేల్చుకుంటామని హెచ్చ రించారు.

సమావేశంలో పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్య ర్థులు.. షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిక్కెట్ల కేటాయింవు సమయంలోనూ సుంకర పద్మశ్రీ అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయవాడ తూర్పు టిక్కెట్ ను ఆమెకు




ప్రకటించారు.అయితే తాను ఎంపీ టిక్కెట్ ను అడిగానని తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆమె ఎన్నికల్లో పోటీ చేయలేదు.



# ఆంధ్రప్రదేశ్‌కు కొత్త సీఎస్ ఖారారు?

**జవహర్ రెడ్డి స్థానంలో విజయానంద్**

అమరావతి.. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కూడా మారారు. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డి స్థానంలో కొత్త సీఎస్ ఖరారు అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే విజయానంద్ ఫైనల్ అయ్యారు. దీంతో ఆంధ్రప్రదేశ్లో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత రాష్ట్రంలో ఐఏఎస్ అధికారు పోస్టింగ్లలో కీలక మార్పులు జరగనున్నాయని సంబంధిత వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత సీఎష్ మారుతున్నట్లు వస్తున్న వార్త నేపథ్యంలో.. ఇందుకు జవహర్ రెడ్డి ఎదుర్కొంటున్న ఆరోపణలే కారణమని ప్రచారం జరుగుతోంది.

కానీ జవహర్ రెడ్డి పదవీకాలం జైన్ నెలాఖరుకు ముగుస్తుం డటంతోనే కొత్త సీఎస్ను ఖరారు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. కాగా విజయానంద్తో పాటు మరికొందరి పేర్లను కూడా పరిశీలి స్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1992 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్.

ఆయన వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి పదవిని కొన్ని రోజులు, పూర్తి అదనవు బాధ్యతలు నిర్వహించారు. బీసీ (యాదవ) సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్గా, ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో సీఎండీగా పనిచేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటి మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శి(ప్రిన్సిపల్ సెక్రెటరీ)గా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

## ముగిసిన ఎన్నికల కోడ్

**ఉత్తర్వులు జారీ**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోడ్ ముగిసింది. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ఎన్నికల కోడ్ ను ఎత్తివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గురువారం సాయంత్రం 6 గంటలతో ఎన్నికల కోడ్ ముగిసినట్టు అందులో పేర్కొన్నది. మార్చి 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన విషయం విధితమే

40 మంది

## సలహాదారులను తొలగింపు

**ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం**

అమరావతి : ఏపీలో ఎన్నికల అనంతరం కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా మరో పరిణామం చోటు చేసుకుంది. ఏపీ ప్రభుత్వం 40 మంది సలహాదారులను తొలగించింది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచే ఈ తొలగింపు ఆదేశాలు అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నది.

కాగా, బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు 20 మంది సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేశారు. చేయనివారిని తాజాగా ప్రభుత్వం తొలిగించింది.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.02/EE-I(H)/GHMC/2024-25/Recall, తేది: 06-06-2024
మొత్తం పనుల సంఖ్య: 5. పని పేరు: DG సెట్ల దెబ్బతిన్న భాగాలను రీకండీషనింగ్ మరియు రీప్లేస్మెంట్ అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 75.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 07-06-2024 మ॥ 4.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 15-06-2024 మ॥ 3.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - I (హౌసింగ్) GHMC, 3వ అంతస్తు, మునిసిపల్ బిల్డింగ్, హరి హర కళా భవన్, సికింద్రాబాద్-500003. ఇతర వివరములకు శ్రీ జి. సంధ్యారాణి AEE, (H)HD, GHMC, సెల్ నెం. 7331189771. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - I, (హౌసింగ్), GHMC
DIPR.RO.No.201-PP/CL/Advt/1/2024-25 , Dt : 06-06-2024

# త్వరలో జైలుకు జగన్, సజ్జల

**టీడీపీ నేత బుద్దా వెంకన్న**

అమరావతి : ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి త్వరలో జైలుకు వెళ్తారని టీడీపీ నేత బుద్దా వెంకన్న ప్రకటించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఎన్నికలకు సంబంధించి ప్రజల తీర్పు ఎలా ఉందో చూశారని.. ఆరా మస్తాన్ సర్వే ఏమైందో కూడా చూశారన్నారు. ఆరా మస్తాన్ ది కేవలం బెట్టింగ్ ల కోసం జగన్ అండ్ కో చేసిన ఫేక్ సర్వే అన్నారు. ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుంచి టీడీపీ పై పెట్రేగిపోయిన వైసీపీ నాయకులను వాళ్ళ నియోజకవర్గాలలో వాళ్ళ కార్యకర్తలే తరిమికొట్టారని.. చంద్రబాబు కుటుంబం పై తప్పుడు విమర్శలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. చంద్రబాబుని అసెంబ్లీలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఫినిష్ చేస్తానని అన్నాడు. కానీ భగవంతుడు వైఎస్ ను లేకుండా చేశాడన్నారు. జగన్ కూడా చంద్రబాబు పై అనేక వ్యాఖ్యలు చేశాడు.

కానీ ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా దేవుడు చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు కుటుంబం రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని.. ఈ రోజు కేంద్రంలో కూడా చంద్రబాబు కీ రోల్ పోషిస్తున్నాడు అంటే మాకు అంతకంటే ఆనందం లేదన్నారు. పవన్ ను మూడు పెళ్లిళ్లు అని విమర్శించాడు. కానీ ఇప్పుడు జగన్‌కు రంకు మొగుడు అయి కూర్చు న్నాడు. అదీ పవన్ కళ్యాణ్ అంటే అని సవాల్ చేశారు. జగన్, కేటీఆర్ ఇద్దరూ కలిసి పోటీ చేసినా లోకేష్ కు వచ్చిన మెజార్టీ రాలేదని గుర్తు చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో బీసీలంతా లోకేష్ కు బ్రహ్మరథం పట్టారు. జగన్ బిసి ల వ్యతిరేకి అన్నారు.



జగన్ ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిందే. ఇంక జగన్ జీవితం జైలుకేనని జోస్యం చెప్పారు. జగన్ మూడు జన్మలెత్తినా సరే తరగని శిక్షలు పడతాయని.. కానీ చంద్రబాబు కుటుంబాన్ని విమ ర్శించిన ఈ కృష్ణా జిల్లాలో ఉన్న పిచ్చి కుక్కల్ని మాత్రం వదిలేది లేదన్నారు. త్వరలోనే సజ్జల రామకృష్ణారెడ్డి జైలుకు వెళ్తాడు. 2024 జూన్ 4 న తెలుగుదేశం పార్ 2 వచ్చింది. ఇప్పటి వరకూ ఉన్నది పార్ట్ 1. ఇంకో 45 సమవత్సరాలు టీడీపీ కి తిరుగు లేదన్నారు.

# రాష్ట్రంలో హింసపై గవర్నర్‌కు ఫిర్యాదు

● సంబంధిత వీడియోలు గవర్నర్‌కు అందించిన వైసిపి
● అధికారం చేపట్టక ముందే దాడులు చేస్తున్న టిడిపి శ్రేణులు
● వాస్తవ వీడియోలు చూసి గవర్నర్ ఆశ్చర్య పోయారు ●

**వైసిపి నేతలు పేర్ని నాని , అంబటి రాంబాబు**

విజయవాడ: ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక టీడీపీ నేతలు బీహార్ తరహా హింసా రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ నేత పేర్ని నాని తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ నేతలు గురువారం సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలిసి ఈ దాడుల గురించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. టీడీపీ గుండాలు వైసీపీ నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారని పేర్ని నాని పేర్కొన్నారు. హింస కోసమే అధికారంలోకి వచ్చినట్టు టీడీపీ నేతల ప్రవర్తన ఉందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. జరుగుతున్న హింసకు సంబంధించి వీడియోలు చూసి గవర్నర్ ఆశ్చర్యపోయారన్నారు. డీజీపీని పిలిపించి విచారణ చేస్తానని గవర్నర్ చెప్పారని పేర్ని నాని పేర్కొన్నారు. ఈ దాడులను సీరియస్గా తీసుకుని చర్యలు తీసుకుంటానని గవర్నర్ చెప్పారన్నారు. ఈ తరహా సంస్కృతి కొనసాగితే ఎల్లకాలం టీడీపీయే అధికారంలో ఉండదు గుర్తుంచుకోవాలన్నారు.

కూటమి నేతల ఒత్తిడి మేరకు పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ దాడులను నిలువరించడానికి 26 జిల్లాల్లో జగన్ కమిటీలు ఏర్పాటు చేశారని.. 26 జిల్లాల్లోని లీగల్ టీంలను యాక్టివేట్ చేశారని.. న్యాయ పోరాటం చేస్తామని పేర్ని నాని వెల్లడించారు. కార్యకర్తలకు, నేతలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఎక్కడైనా దాడులు జరిగితే కమిటీ వాళ్ళకి అండగా ఉంటుందన్నారు. టీడీపీ చేసే హింసను ప్రజలకు తెలియజేస్తామన్నారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు కాపాడుకోడానికి మేము తిరుగుబాటు చెయ్యాల్సి వస్తుందని పేర్ని నాని హెచ్చరించారు.

**తెలంగాణ ప్రభుత్వం**
జన శిక్షణ సంస్థాన్, హైదరాబాద్
మల్లేపల్లి ఐ.టి.ఐ. క్యాంపస్, విజయనగర్ కాలనీ,
హైదరాబాద్ - 57
పనికిరాని పాత వస్తువులు అమ్మడం కొరకు ఓపెన్ కొటేషన్ కోరుతున్నాం. సంస్థ పేరు మీద రూ. 2,500/- డి.డి. తీసుకొని పోటీలో పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనివేళలలో సంప్రదించవచ్చు. ప్రా॥ తేది: 07-06-2024, ఉ॥ 10.30 గం॥లు. ము॥ తేది: 12-06-2024. (6 పనిదినములు), సా॥ 5.00 గం॥ల లోపు వచ్చినవి మాత్రమే స్వీకరించడును.
సం/- సంచాలకులు, జె.ఎస్.ఎస్. హైదరాబాద్, ఫోన్: 040-23311443
DIPR.RO.No.204-PP/CL/Advt/1/2024-25, Dt : 06-06-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయం, వెటర్నరీ సెక్షన్, ఎల్.బి.నగర్ జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.01/DD/VET/LBNZ/GHMC/2024-25, తేది: 106-06-2024
పని పేరు: బక్రీద్ 2024-2025 సందర్భంగా ఆవులు మరియు ఇతర ఉత్పాదక జంతువుల వధ నిరోధానికి కొన్ని ఏర్పాట్లు . అంచనా వ్యయం (రూ.లలో) : 4,61,280/- ప్రారంభ తేది : 07-06-2024 మరియు చివరి తేది: 08-06-2024 మ॥ 1.00 గం॥లకు. తదుపరి వివరములను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ సెక్షన్, ఎల్.బి.నగర్ జోన్, GHMC
DIPR.RO.No.173-PP/CL/Advt/1/2024-25 , Dt : 06-06-2024

KFINTECH
EXPERIENCE TRANSFORMATION
**కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్**
CIN: L72400TG2017PLC117649
రిజిస్టర్డ్ కార్యాలయం: సెలీనియం, టవర్ బీ, ప్లాట్ నంబర్-31 & 32, ఫైనాన్షియల్ జిల్లా, నానక్‌రామ్‌గూడ, సెరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణా - 500032, టెలీ. నంబర్ : + 91 40 7961 5565, వెబ్‌సైట్ : www.kfintech.com, ఈమెయిల్ : investorrelations@kfintech.com

**పోస్టల్ బ్యాలెట్ మరియు ఈ-వోటింగ్ సమాచారం యొక్క ప్రకటన**

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యులకు ఇందుమూలంగా ఇవ్వబడిన నోటీసు ఏమనగా కంపెనీస్ (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు 2014 ("నియమాలు") యొక్క నియమాలు 20 మరియు 22తో చదవబడే కంపెనీస్ చట్టం, 2013 ("చట్టం") లో సెక్షన్స్ 108 మరియు 110 యొక్క ఏర్పాట్లకు అనుగుణంగా, మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (జాబితా బాధ్యతలు మరియు వెల్లడింపు ఆవశ్యకతలు) నిబంధనలు, 2015, (ఎల్ఓడీఆర్ నిబంధనలు) లో నిబంధన 44, జనరల్ సర్క్యులర్ నంబర్ 09/2023వ తేదీ సెప్టెంబర్ 25, 2023కి మరియు ఇతర సర్క్యులర్స్‌కు చెందినది, కార్పొరేట్ వ్యవహారాల శాఖ (ఎంసీఏ సర్క్యులర్స్)చే జారీ చేయబడింది మరియు చట్టంలో ఏవైనా ఇతర వర్తించే ఏర్పాట్లు ఉంటే తదనుగుణంగా, అక్కడ ఉన్న నియమాలు, సర్క్యులర్స్ మరియు నోటిఫికేషన్స్ (ఏవైనా చట్టబద్ధమైన సవరణ (లు) సహా), వర్గీకరణ (లు), ప్రత్యామ్నాయం (లు) లేదా పునః శాసనం (లు) చేయడం ద్వారా తాత్కాలికంగా అమలులో ఉన్నవి), పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన తీర్మానాలను ఎలక్ట్రానిక్స్ మార్గం (ఈ-వోటింగ్) ద్వారా మాత్రమే వోటింగ్ చేయడం ద్వారా జారీ చేయడానికి కంపెనీ సభ్యులు పరిశీలించడం కోసం ప్రతిపాదించబడ్డాయి.

ఎంసీఏ సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఈ-వోటింగ్‌కు సంబంధించిన ఆదేశాలతో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు **శుక్రవారం, మే 31, 2024** నాటికి (అనగా కటాఫ్ తేదీ) డిపాజిటొరీస్ నిర్వహించిన సభ్యులు యొక్క రిజిస్టర్/లబ్దిదారి యజమానుల జాబితాలో కనిపించిన సభ్యుల పేర్లకు మరియు రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్‌ఏజెంట్ ("ఆర్‌టీఏ") / డిపాజిటరి పార్టిసిపెంట్స్ ("డీపీలు")తో నమోదైన ఈమెయిల్ అడ్రస్‌లకు మాత్రమే ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపించబడింది. గురువారం, జూన్ 06, 2024 నాటికి ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం పూర్తయ్యింది.

నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డీఎల్") వారి వెబ్‌సైట్ **www.evoting.nsdl.com** పై షేర్‌హోల్డర్ రిలేషన్స్ సెక్షన్ క్రింద కంపెనీ వెబ్‌సైట్ **www.kfintech.com**పై మరియు కంపెనీ లేదా ఈక్విటీ షేర్స్ జాబితా ఉన్న స్టాక్ ఎక్స్‌ఛేంజెస్ వెబ్‌సైట్ అనగా బీఎస్ఈ లిమిటెడ్ ("బీఎస్ఈ") వారి వెబ్‌సైట్ **www.bseindia.com** పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఈ") వారి వెబ్‌సైట్ **www.nseindia.com** పై పోస్టల్ బ్యాలెట్ నోటీసు లభిస్తుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా లావాదేవీ చేయవలసిన వ్యాపార అంశాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ పోస్టల్ బ్యాలెట్ నోటీసులో నోట్ నంబర్ 6లో కేటాయించబడిన తనిఖీ ప్రక్రియ ప్రకారం తనిఖీ చేయబడటానికి అందుబాటులో ఉంటాయి.

పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసు భౌతిక కాపీస్ లేదా పోస్టల్ బ్యాలెట్ పత్రాలు కంపెనీ సభ్యులకు పంపిణీ చేయబడవని మరియు భౌతిక బ్యాలెట్ పత్రాలు స్వీకరించబడవని సభ్యులు గమనించాలి.

**దూరం నుండి ఈ-వోటింగ్ చేయడానికి ఆదేశాలు**

చట్టంలో సెక్షన్స్ 108 మరియు 110 ప్రకారం దాని క్రింద రూపొందించబడిన సంబంధిత నియమాలు మరియు ఎల్ఓడీఆర్ నిబంధనలలోని 44వ నిబంధనతో చదవబడుతుంది, పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన తీర్మానాలు పై తమ వోటు చేసే హక్కును వినియోగించడానికి కంపెనీ ఈ-వోటింగ్ సదుపాయాన్ని కేవలం తమ సభ్యులకు మాత్రమే కేటాయిస్తుంది. ఎలక్ట్రానిక్ వోటింగ్ సదుపాయం కేటాయించడానికి కంపెనీ ఎన్ఎస్‌డీఎల్‌ను ఏజెన్సీగా నియామకం చేసింది.

**సభ్యులు అందరూ దయచేసి ఈ క్రింది అంశాలు గమనించాలి:**

i. **శుక్రవారం, మే 31, 2024**న కటాఫ్ తేదీగా, సభ్యుల రిజిస్టర్ లో/లబ్దిదారు యజమానుల జాబితాలో పేర్లు నమోదైన సభ్యులకు మాత్రమే రిమోట్ ఈ-వోటింగ్‌చేసే సదుపాయానికి అర్హులు. సభ్యుల వోటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ పెట్టుబడిలో తమ వాటాకు తగినట్లుగా ఉంటుంది. కటాఫ్ తేదీ నాటికి సభ్యునిగా లేని ఏ వ్యక్తియైనా ఈ నోటీసును కేవలం సమాచార లక్ష్యం కోసం మాత్రమే పరిగణన చేయాలి. ఒక సభ్యుడు పోస్టల్ బ్యాలెట్‌లో ప్రాక్సీ ద్వారా తన వోటును వినియోగించలేడు.

ii. రిమోట్ ఈ-వోటింగ్ సమయం **ఉదయం 9:00 గంటలు** (భారత కాలమానం) నుండి **శుక్రవారం, జూన్ 07, 2024** నాడు ఆరంభమవుతుంది మరియు **సాయంత్రం 5:00 గంటలకు** (భారత కాల మానం), శనివారం **జూలై 06, 2024** నాడు ముగుస్తుంది. రిమోట్ ఈ-వోటింగ్ సమయం ముగిసినప్పుడు రిమోట్ ఈ-వోటింగ్ మాడ్యూల్‌ను ఎన్ఎస్‌డీఎల్ ముగిస్తుంది.

iii. తీర్మానం పై సభ్యుడు ఒకసారి తన వోటు వేసిన తరువాత, సభ్యుడు తదుపరి దానిని సవరించటానికి లేదా మళ్లీ వోటు వేయడానికి అనుమతించబడడు.

iv. డీమెటీరియలైజ్డ్ (డీమ్యాట్) విధానంలో మరియు భౌతిక విధానంలో షేర్స్ కలిగిన సభ్యులు కోసం మరియు తమ ఈ-మెయిల్ ఐడీలు రిజిస్టర్ చేయని సభ్యుల కోసం కూడా రిమోట్ ఈ-వోటింగ్ విధానం గురించి పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఇవ్వబడింది.

**ఈ-మెయిల్ అడ్రస్ రిజిస్టర్ చేయడానికి /నవీకరించడానికి ప్రక్రియ**

i. భౌతిక రూపంలో షేర్స్ కలిగిన సభ్యులు మరియు కంపెనీతో తమ ఈ-మెయిల్ ఐడీలు నవీకరించని సభ్యులు ఫార్మ్ ఐఎస్ఆర్-1లో తగిన విధంగా భర్తీ చేయబడిన భౌతిక కాపీని ఆర్‌టీఏ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నంబర్ఎస్ 6-2, 6వ అంతస్థు, పినకల్ బిజినెస్ పార్క్, అచూరా సెంటర్ ప్రక్కన, మహాకాళి కేవ్స్ రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి 400093కి పంపించడం ద్వారా లేదా investor@bigshareonline.com పై తమ ఈ-మెయిల్ ఐడీలను పంపించడం ద్వారా తమ ఈ-మెయిల్ ఐడీలను నవీకరించవలసిందిగా /రిజిస్టర్ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

ii. డీమెటీరియలైజ్డ్ (డీమ్యాట్) విధానంలో షేర్స్ కలిగిన సభ్యులు సంబంధిత డీపీలతో తమ ఈ-మెయిల్ ఐడీలను రిజిస్టర్‌చేయవలసిందిగా /నవీకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. ఈ-మెయిల్ ఐడీలను నమోదు చేయడంలో ఏవైనా సందేహాలు/సమస్యలు ఉంటే, సభ్యులు investorrelations@kfintech.comకి రాయవచ్చు.

**సాంకేతిక సహాయం అవసరమైన సభ్యులు**

i. సభ్యుల కోసం www.evoting.nsdl.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్‌లో లభించే ఫ్రీక్వెంట్లీ ఆస్క్డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూలు) మరియు ఈ-వోటింగ్‌యూజర్ మేన్యువల్‌ను చూడవచ్చు; లేదా

ii. 022-48867000 పైకాల్ చేయవచ్చు; లేదా

iii. శ్రీమతి. ప్రజక్తా పాలే, ఆఫీసర్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, 4వ అంతస్థు, ఏ వింగ్, ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013, భారతదేశం ఎన్ఎస్‌డీఎల్‌ను evoting@nsdl.com పై సంప్రదించండి.

**పోస్టల్ బ్యాలెట్ ఫలితం**

i. న్యాయబద్ధమైన, నిజాయితీ విధానంలో ఈ-వోటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను నిర్వహించడానికి కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ కంపెనీ సెక్రటరీ ప్రాక్టీస్ చేస్తున్న శ్రీ. ఎస్.ఎన్. విశ్వనాథన్ (ఏసీఎస్: 61955, సీఓపీ నంబర్ 24335), లేదా అతడ్ని సంప్రదించడంలో విఫలమైతే, శ్రీమతి.మాలతి కుమార్, కంపెనీ సెక్రటరీ ప్రాక్టీస్ చేస్తున్న (ఏసీఎస్: 15508, సీఓపీ నంబర్10980), ఎం/ఎస్, ఎస్.ఎన్. అనంతసుబ్రమణియన్ & కో., కంపెనీ సెక్రటరీస్ యొక్క భాగస్వాములను, స్క్రూటినైజర్‌గా నియామకం చేసింది.

ii. స్క్రూటినైజర్ నివేదికతో పాటు పోస్టల్ బాలెట్ (ఈ-వోటింగ్ ప్రక్రియ ద్వారా) ద్వారా నిర్వహించబడిన వోటింగ్ ఫలితాలు ఛైర్ పర్సన్ లేదా అధికారం పొందిన అలాంటి వ్యక్తిచే, మంగళవారం, జులై 09వ తేదీ, 2024 నాడు లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి. ఇవి కంపెనీ వారి వెబ్‌సైట్ **www.kfintech.com** పై, మరియు ఎన్ఎస్‌డీఎల్ వెబ్‌సైట్ **www.evoting.nsdl.com** పై ప్రదర్శించబడతాయి మరియు బీఎస్ఈ వెబ్‌సైట్ **www.bseindia.com** పై మరియు ఎన్ఎస్ఈ వెబ్‌సైట్ **www.nseindia.com** పై కూడా అందుబాటులో ఉంటాయి. కంపెనీ పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో కూడా ప్రదర్శిస్తుంది.

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ కోసం
సంతకం/-
అల్పన కుందు
కంపెనీ కార్యదర్శి మరియు
కాంప్లియెన్స్ అధికారి

తేదీ: జూన్ 06, 2024
ప్రదేశం: ముంబయి

సూర్య
విజయవాడ
శుక్రవారం
7 జూన్ 2024


# సంపాదకీయం

editpage@suryaa.com

మొన్న ఢిల్లీలో అత్యధిక ఉష్ణోగ్రత 52.3 డిగ్రీల సెల్సియస్ మరువక ముందే నాగపూర్లో నిప్పులవాన కురిసిందా అన్నట్లు 56 డిగ్రీల సెల్సియస్ వేడి నమోదైంది. దీనిని ఇంకా అధికార యంత్రాంగం ధృవీకరించక పోయినా అధిక వేడి నమోదవ్వడం అనేది వాస్తవం. ఈ వారంలో ఎండలు ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ(ఐ.యం.డి) హెచ్చరించింది. ఐ.యం.డి చెప్పినదాని కంటే ఎక్కువగానే వేడి నమొదవ్వడం గమనార్హం. ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎప్పటి నుండో శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నారు. కర్ణుడు చావుకి కోటి కారణాలు అన్నట్లు ఈ భూతాపానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానమైంది అన్ని రకాల కాలుష్యం అన్నది కాదనలేని వాస్తవం. ధరణికి ఈ గతి పట్టడానికి

## అధికవేడి కూడా సామాజిక విపత్తే

అగ్రదేశాల ఆగడాలే. ఎలా అంటారా అయా దేశాలు వాతావరణానికి చేస్తున్న హానే ఎక్కువ. ఇంకో ప్రక్క మణిపూర్లో వరదలు. ఇవన్నీ వాతావరణ మార్పులకు ఒక హెచ్చరిక. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది. అధికవేడి, తుపానులు, వరదలు లాంటి వాతావరణ విపత్తులు వచ్చినప్పుడు జనాలు గగ్గోలు పెడతారు. కొన్ని రోజుల తరువాత షరా మామూలే ! ఇలా జరగడానికి మనకందరికీ కారణాలు తెలుసు. ఇటువంటివి రాకుండా మనం ఏమి చేయాలి.. ఏమి చేయకూడదు...వీటిని ఎలా పరిష్కరించాలి...అని ఆలోచించి ఆచరణలో పెట్టాలి. అంతే తప్ప "నవ్వి పోదురు గాక నాకేమీ సిగ్గు" అనే చందాన్న ఉండకూడదు. మనం మన ఆరోగ్యం మీద ఎంత శ్రద్ధ తీసుకుంటామో అదే శ్రద్ధ పర్యావరణ ఆరోగ్యం మీద కూడా దృష్టి పెట్టాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అనేది ప్రకృతికి కూడా వర్తింపజేయాలి. అందుకని ముందుగానే జాగ్రత్తపడాలి. మనం జీవించాలంటే వాతావరణం సహకరించాలి. లేదంటే మానవాళి మనుగడకే ప్రమాదం. ప్రభుత్వాలు ఇటువంటి విపత్తులను సామాజిక సమస్యలుగా పరిగణించాలి. విపత్తులు వచ్చిన తరువాత కోట్ల రూపాయలు తక్షణ ఉపశమనం కోసం ఖర్చు పెడతారు. దానికి బదులుగా ముందుగా మేలుకోవడం మంచిది. విపత్తులు రాకుండా దీర్ఘకాలిక చర్యలను చేపట్టాలి. దీనికి గాను ప్రజలకు అవగాహన పరచాలి. రాజు గారి పాలు - నీరు కథలా కాకుండా ప్రతీ ఒక్కరూ పర్యావరణ రక్షణ కోసం బాధ్యత తీసుకోవాలి. విపరీతంగా ఎ.సి లు, ఫ్రిజ్లు, ప్లాస్టిక్లను, విద్యుత్తును వాడుతున్నాం. ఈ పరిస్థితులను ప్రకృతి కొంతవరకే భరిస్తుంది. తరువాత తనపని తాను చేసుకుంటుంది. అప్పుడు గోల పెట్టినా ఏమీ చేయలేము. పిల్లల భవిష్యత్తు కోసం బాగా చదివిస్తాం. ఆస్తులు కూడబెట్టి ఇస్తాం. కానీ వారు సుఖంగా జీవించాలంటే పర్యావరణం సహకరించాలనే విషయం మర్చిపోతున్నాం. అందరం పర్యావరణం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కూడా దృష్టి పెట్టాలి. పర్యావరణ రక్షణ కోసం మరికొన్ని చర్యలు తీసుకోవాలి. ఉల్లంఘించిన వారిపై ఉక్కుపాదం మోపాలి. కాదు లేదంటే మరికొన్ని వైపరీత్యాలు అనుభవించడానికి రెడీగా ఉండాలి.ఢిల్లీలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకు కారణం రాజస్థాన్ నుండి వీస్తున్న వేడి తేమతో కూడిన గాలులు ముందుగా ఢిల్లీ శివార్లను తాకడమే అని నిపుణులు తెలుపుతున్నారు. రాజస్థాన్ హర్యానా నుండి పొడితో కూడిన వెచ్చని గాలులు, హీట్ వేవ్స్ మరో కారణమని శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు ఒక ప్రాంతంలో హీట్వేవ్ ప్రకటించబడుతుంది.ఒక స్టేషన్ యొక్క గరిష్ట ఉష్ణోగ్రత మైదాన ప్రాంతాలలో కనీసం 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, తీరప్రాంత స్టేషన్లలో 37 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ, కొండ ప్రాంతాలలో కనీసం 30 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అయా ప్రాంతాలలో హీట్ వేవ్స్ కదులుతున్నట్లు పరిగణిస్తారు. మనదేశం చాలా కాలం క్రిందటే హీట్వేవ్ల బారినపడింది. గత కొన్ని దశాబ్దాలుగా పెరిగిన వాతావరణ మార్పుల కారణంగా వేడి తరంగాల ప్రభావం కూడా గణనీయంగా పెరిగింది. రాజస్థాన్ , గుజరాత్ , ఉత్తరప్రదేశ్ , ఢిల్లీ , హర్యానా , పంజాబ్ , మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు హీట్వేవ్ల వల్ల ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి.అధిక వాతావరణ పీడన వ్యవస్థలు, ఎల్ నినో, లానినా లాంటి వాతావరణ వైవి ధ్యాలు, కరువు, పొడి పరిస్థితులు, గాలి రవాణాలో మార్పులు, భౌగోళిక పరిస్థితులు మొదలైనవి సహజ కారణాలుగా చెప్పొచ్చు. గ్లోబల్ వార్మింగ్ కూడా అధిక ఉష్ణోగ్రతలుకు కారణం. మానవ పరంగా శిలాజ ఇంధనాలను అధికంగా వాడుతున్నాం. పరిమితికిమించి అడవులను నిర్మూలన చేస్తున్నాం. ప్లాస్టిక్లను అధికంగా వాడుతున్నాం హరిత వాయువులకు కారకాలైన అనేక ప్రకృతివిరుద్ధ పనులను చేస్తున్నాం. అధిక జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలు, భవనాలు, కాంక్రీటు ఉపరితలాలు ఎక్కువ వేడిని గ్రహించి నిలుపుకుంటాయి. ఇది అధిక ఉష్ణోగ్రతలకు దారితీస్తుంది. వేగవంతమైన వేడి పెరుగుదల శారీరక అనారోగ్యాలను కలిగిస్తుంది. విద్యుత్ డిమాండ్ పెరిగి గ్రిడ్ విఫలం అవడానికి అవకాశం ఉం టుంది. ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలిగి స్తాయి. నీటి వనరులపై కూడా దీని ప్రభావం ఉంటుంది. నీటి వనరులు ఎండిపోవడం, వ్యవసాయం, గృహ అవసరాల కోసం నీటి లభ్యత తగ్గడం వలన నీటి వనరుల కోసం పోటీ పెరుగుతుంది. ఇవి కరువుల సంభావ్యతను పెంచుతాయి. సాగునీటికు డిమాండ్ కూడా పెరుగుతుంది. వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. ఆహార అభద్రతను పెంచుతుంది. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ ప్రకృతిలో మరింత తీవ్రంగా ఉండే వేడి తరంగాల పెరుగుదల మానవ ఆరోగ్యంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపి మరణాల సంఖ్యను పెంచుతాయి.

# వైసీపి రాజకీయ భవితవ్యం లెక్కేమిటి?

● నేటి పరాభవంతో ఆ పార్టీని ఉనికే ప్రశ్నార్థకం ● జగన్ని కేసులు చుట్టుముట్టకుండా కాపాడే అదృష్టం ఎక్కడుంది? ● జైలుపాలైతే పార్టీని ముందుండి నడిపించడానికి ఎవ రున్నారు? ● కుటుంబసభ్యులందరినీ దూరం చేసుకున్న జగన్ ● జైలుకెళితే పార్టీని చీల్చేంతుకు కాచుకున్న నేతలు

రామకోటేశ్వరరావు దామిశెట్టి,
9110307115



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలను చూసి యావత్ దేశం నివ్వెరపోతుంది. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించి 151 స్థానాలను సాధించిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్సీపి)కి 2024 పరాభవం ఆ పార్టీని ఉనికినే ప్రశ్నార్థకం చేస్తుంది. ఫలితాల పట్ల పార్టీ శ్రేణుల నుంచి సామాన్యుల వరకు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలంటే అల్లాఉద్దీన్ అద్భుత దీపం ఉంటే తప్ప అది సాధ్యం కాదనిపిస్తుంది. జీరో నుంచి హీరో స్థాయికి ఎదగడం ఎవరికైనా ఒకసారే సాధ్యమౌతుంది. మళ్లీ జీరోకి పడిపోయాక తిరిగి హీరో స్థాయికి చేరుకోవాలంటే కుటుంబ సహకారం,క్యాడర్ విశ్వాసం,పార్టీని నడిపించడానికి కావాల్సిన నాయకా గణం, అన్నింటికి మించి ఈ ఐదేళ్ల పాటు జగన్ని కేసులు అనేవి చుట్టుముట్టకుండా కాపాడే అదృష్టం కూడా కలిసి రావాలి. 1 అలాంటి పరిస్థితులు లేనప్పుడు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీని స్థాపింపించిన నాటి పరిస్థితులు వేరు...ఆయన్ను సీఎంగా చూసిన అనంతర పరిస్థితిలు వేరు. 12 అసెంబ్లీ సీట్ల నుంచి 67 కి రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు. కానీ 67 నుంచి 151 కి రావాలంటే ఐదేళ్ల సమయం పట్టింది. అలాంటిది 11 సీట్ల నుంచి మళ్లీ 88 మ్యాజిక్ ఫిగర్ స్థానాలకు రావాలన్నా లేదా 151 లాంటి లార్జెస్ట్ నంబర్కి చేరువ కావాలన్నా ఇంకెన్నేళ్లు పడుతుందో అనేది జగను, క్యాడరే ఆలోచించుకోవాలి. జగన్ సీఎం కాకముందున్న నేపథ్యానికి ప్రజల విశ్వాసం అనేది వెన్నుదన్నుగా నిలిచింది. వైఎస్ కుటుంబీకులు క్రికెట్ జట్టు ప్రాబబుల్సా అహోరాత్రాలు పనిచేశారు. జగన్ని ఎప్పుడెప్పుడు సీఎంని చేసుకుందామా అన్న కసి రాష్ట్ర ప్రజల్లో మెజార్టీ స్థాయిలో కనిపించింది. ఆయన కుటుంబీకుల్లో బాధ్యత పెల్లుబికింది. కానీ ఇవాళ అది లోపించింది. జగన్ ఒక్కడే మిగిలాడు. ఏపిలో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం జగన్ పై కక్ష సాధింపు చర్యలకు దిగితే, దురదృష్టవశాత్తు అతను జైలుపాలైతే పార్టీని ముందుండి నడిపించడానికి వివేకా గానీ,విజయమ్మ గానీ, షర్మిల గానీ ఎవరూ లేరు...ఒక్క భారతి తప్ప. 2019లో సీఎం గా బాధ్యతలు చేపట్టాక...ఆయన పరిపాలనా వ్యవహారాల్లో సంస్కరణలు తీసుకొచ్చారు గానీ ...పార్టీలో సంస్కరణలు తీసుకురాలేకపోయారు. కొంత మంది పార్టీ నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం, అతి కొద్ది మంది అధికారులను .... పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపిలకు బాస్లను చేయడంతోనే జగన్ నిండా మునిగారని ఫలితాల అనంతరం మాజీలైన ప్రజాప్రదినిధులే ఆరోపిస్తున్నారు. పార్టీకి ప్రభుత్వానికి ...వాలంటీర్,సచివాలయ వ్యవస్థ అనేది అడ్డుగీతగా మారడం వల్లే ప్రజల దగ్గరకు తాము వెళ్లలేకపోయామని మాజీ ఎమ్మెల్యేలు,ఎంపిలంతా వాపోతున్నారు. ఓటమికి గల కారణాలు విశ్లేషించుకుని సంతృప్తి చెందడం తప్ప పార్టీకి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి కొన్నేళ్ల సమయమే పట్టొచ్చనే భయంకర నిజాన్ని పార్టీ శ్రేణులంతా జీర్ణించుకోక తప్పదు.

జగన్ పై ఉన్న పాత కేసులను తిరగతోడి మళ్లీ జైలుకి పంపినా... అటు కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వానికి పెద్ద చిక్కులే వచ్చేట్లు ఉన్నాయి. 240 లోక్ సభ సీట్లతో మైనార్టీ ప్రభుత్వంగా ఏర్పడి టిడిపి, జేడియూ ల మెజార్టీ సహకారంతో భాగస్వామ్య పక్షాలతో కలిసి మైనార్టీ ప్రభుత్వాన్ని నడుపుతున్న మోదీ సర్కార్కి జగన్ కేసుల అంశం అనేది ఇండియా కూటమికి ఐదేళ్ల పాటు అస్త్రంలా మారనుంది.బహుశా ఈ ప్రమాదంతో అయినా జగన్ని అరెస్ట్ చేసి జైలుకి పంపే అవకాశాలు కూడా తక్కువే ఉంటాయి. బి.జె.డి, బీ.ఆర్.ఎస్, లలో ఏ పార్టీ అయినా సరే కింగ్ మేకర్ గా ఉన్నా జగన్ సేఫ్ సైడ్ లో ఉండే వారు.కానీ బీ.ఆర్.ఎస్ కి లోక్ సభ లో స్థానమే లేకుండా పోగా, నవీన్ పట్నాయక్ ప్రభుత్వమే కూలిపోయింది. ఇక ఎటొచ్చీ మమతా బెనర్జీ తప్ప జగన్ తరుపున గట్టిగా వాదించే వారెవరూ లేరు.వైఎస్సార్సీపి, బీ.ఆర్.ఎస్, బీజెడి ఈ మూడు పార్టీల మధ్య గత పదేళ్ల నుంచి సత్సంబంధాలు న్నాయి. విచిత్రమేమిటంటే ఈ మూడు పార్టీలకే 2024 ఎన్నికల్లో లోక్ సభ మెజార్టీ స్థానాలు లేకుండా పోయాయి. అయితే రానున్న ఐదేళ్లలో ఇండియా కూటమికి తటస్థులు సహకరించి, ఎన్డీయేలో చీలిక ఏర్పడితేనే జగన్ రాజకీయ భవిష్యానికి అన్నింటా ఊరట లభిస్తుందనేని సుస్పష్టం.ఫలితాల అనంతరం జనసేన చీఫ్ కొణిదెల పవన్ కళ్యాణ్ జగన్పై ఎలాంటి కక్ష సాధింపు చర్యలుండబోవని తమ ధ్యేయమంతా రాష్ట్ర అభివృద్ధి పైనే అని చెప్పినప్పటికీ చంద్రబాబు,లోకేష్ నిమ్మకుంటారా అనేది సందేహమే.అంతే కాదు జగన్ని ఇప్పటికిప్పుడు అరెస్ట్ చేస్తే ఈ ఏడాది చివరి లోపు హర్యానా, మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. చంద్రబాబు ఇక పై ఎలాంటి స్టెప్ తీసుకోవాలన్నా...ఇక నుంచి మోదీని,పవన్ని సమాచారం ఇచ్చే తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు సాక్షాత్తు ప్రెస్ మీట్లోనే వెల్లడించారు.ఏపిలో కూటమికి బీజం వేసిందే పవన్ కళ్యాన్ అని అంగీకరించారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఏం జరిగిన చంద్రబాబు కు తప్ప మూడో కంటికి తెలిసేదే కాదు.ఇప్పుడు పవన్ కళ్యాణ్ని అన్ని విషయాలకు తోడుబెట్టుకుని వెళ్లక తప్పదు. అంతే కాదు చంద్రబాబు తోక జాడిస్తే కమలదళనేతలు పవన్ చేత మొట్టికాయలు వేయించే పరిస్థితి కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో జగన్ కొంత కాలం సేఫ్ గేమ్ ఆడుతూ పార్టీని బలోపేతం చేసుకునే వెసులుబాటు ఉంది. రాజకీయాల్లో ఒంటెద్దు పోకడలు, అశాస్త్రీయ ప్రయోగాలకు ఎక్కువ కాలం ఉనికి ఉండదు. 2019 ముందు వరకు జగన్ అనే వ్యక్తి జనానికి నయా పైసా కూడా ఇవ్వలేదు.అలాంటి వ్యక్తి రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలను ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ఎత్తి చూపి , చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నవరత్నాల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చాడు.ఫలితంగా ప్రజలు 151 స్థానాలిచ్చారు.ఈ సీట్లన్ని ఒకప్పటి కాంగ్రెస్,టిడిపి సీట్లే కదా. నేనేమే కొత్తగా సాధించినవి కాదు కాదా... సో 2019కి ముందు నేను ఏమీ ఇవ్వకపోయినా 151 ఇచ్చారు,ఇప్పుడు అన్నీ ఇచ్చినా 11 సీట్లే మిగిల్చారు.లెక్క సరిపోయింది. ఇచ్చిన ప్రజలే మళ్లీ తీసుకున్నారు. కాబట్టి మళ్లీ జీరో నుంచి ఆట ప్రారంభించి ప్రజల మనసు గెలిచి ,ప్రజల మధ్యనే ఉంటే 2019 లాంటి అద్వితీయ ఫలితాలు అందుకోవచ్చని నమ్మి ప్రయాణం చేస్తే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఇన్ని కోట్ల మందికి ఇన్ని సంక్షేమ ఫలాలు అందించినా కేవలం 11 సీట్లే ఇచ్చారని, అవ్వాతాతలు,అక్కా చెల్లెమ్మల అభిమానం,ఆప్యాయత ఏమైపోయిందని నిట్టూరుస్తున్న జగన్కి ఒక ప్రధాన విషయం అయితే నేటికీ బోధపడలేదు. జగన్ ఏమనుకున్నాడో అది ప్రజలకిచ్చాడు గానీ...ప్రజలు ఏమి కోరుకున్నారో అది జగన్ ఇవ్వలేకపోయాడు.అందుకే ఆయన పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ప్రధానం పార్టీ ప్రజాప్రతినిధులకు సంస్కారం లోపించింది.ఆడవాళ్ల పట్ల దిగజారుడు మాటలు,వ్యాఖ్యలు,ప్రకటనలు ప్రజలకు కంపరం పుట్టించాయి. చంద్రబాబు భార్య,లోకేష్ భార్య, పవన్ పెళ్లిళ్ళు,భార్యలు పట్ల వైసీపి క్యాడర్ ,సంబంధిత సోషల్ మీడియా శ్రేణులు చేసిన నిత్య కృత్య పోస్టులు వైసీపి పతనానికి ప్రధాన కారణమయ్యాయి. విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఇచ్చిన ప్రాధాన్యత ....స్వామి వారి రథం తగులబడిన విషయంలో శ్రద్ధ చూపినట్లైతే పరిస్థితి మరోలా ఉండేది. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పు, కృష్ణా జిల్లా పేరు మార్పు, కోస్తాంధ్రాలో కాపులు ప్రధానంగా ఉంటున్న ఏరియాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పాటు ఇలా సామాజిక వైరాలున్న చోట అసంబద్ధ ప్రయోగాలు చేసిన ఫలితమే 11 సీట్లు.పవన్ కళ్యాణ్పై పగతో అంబేద్కర్ కోన సీమ అని పెట్టాలనుకోవడం, చంద్రబాబు పై కోపంతో కృష్ణమ్మ పేరుతో ఉన్న జిల్లాను చీల్చి ఎన్టీఆర్ అని పెట్టడం, ఏజిల్లాకు కూడా వంగవీటి రంగా పేరు పెట్టకపోవడం అనేది కాపులను మరింత ఆగ్రహానికి గురిచేసింది. ఆర్థికంగా-రాజకీయంగా బలంగా ఉన్న కమ్మలను, సామాజికంగా బలంగా ఉన్న కాపులకు చెందిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఇద్దరితో వైరం వల్ల జగన్ అధోఃపాతాళానికి వెళ్లక తప్పలేదు.దీనికి తోడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మంత్రులంతా జనం జపం మానేసి జగన్ జపం చేస్తూ కాలయాపన చేశారు.కనీసం తమ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో,సంక్షేమ తాలూక గణాంకాలు ఎలా ఉన్నాయో కూడా తెలుసుకోలేనంత మొద్దు నిద్రలోకి వెళ్లి కేవలం జగన్ మీదే ఆధారపడి ప్రయాణం చేశారు. జగన్ అభివృద్ధి చేయకపోయినా ప్రజలు సహించే వారు గానీ ప్రజల ప్రాణాలు తీసే మద్యం బ్రాండ్లకు అనుమతి ఇవ్వడం, రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గాలైన కాపు-కమ్మలకు ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాల్లో అత్యుత్సాహం ప్రదర్శించి వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం వల్ల ఇంతటి ఘోర పరాభవాన్ని మూటగట్టుకోక తప్పలేదు. ఇప్పుడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడే ఎన్డీయే ప్రభుత్వం కూడా వైసీపి సర్కార్ - 2 లా ఉండబోతుంది. సూపర్ సిక్స్ పథకాలు అన్నీ వర్తింపజేయాలంటే జగన్ తెచ్చిన అప్పులకు అక్షరాల మూడు రెట్ల అప్పులు తీసుకురావాలి. లేదా 12 నెలల్లోనే ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుంది.ఈ లోగా మోదీకి చిరెత్తి జమిలి ఎన్నికల అంశాన్ని తెరమీదకు తెచ్చి... 2026 చివరి కల్లా పూర్తి కానున్న నియోజకవర్గాల పునర్విభజనను ముగించి 2027 కల్లా పొరపాటున ఎన్నికలకు వెళ్లారా ..ఇక టిడిపి-జనసేన-బీజెపి ప్రభుత్వానికి ఎన్నికలను ఎదుర్కొనే సమయం కూడా ఉండదు. మొత్తం మీద ఏపిలో రానున్న పరిపాలన అంతా అస్తవ్యస్తం అయ్యేది లేనిది...మోదీ నిర్ణయం, చంద్రబాబు అప్పుల సాధన మీదే ఆధారపడి ఉండబోతుంది.

# బీజేపీ తన వైఖరి మార్చుకుంటుందా?

● "అబ్ కీ బార్ చార్ సౌ పార్ " అంటూ 400 సీట్లు అంటూ బీరాలు ● ఈ సారి ఎన్నికలలో కమలనాధుల కండకావరం తీరింది ● కళ్లు బైర్లు కమ్మేలా తీర్పు చెప్పిన ఓటర్లు ● ఉత్తర ప్రదేశ్లో పని చేయని యోగి తంత్రాలు ● దక్షిణాది ఈ సారి కాసింద కమలం పార్టీని అందుకుంది

డా.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.




ఎన్ డీఏ కూటమి మెజార్టీసీట్లు గెలిచినా గతంలో సొంతంగా సాధించిన మెజార్టీని మాత్రం కోల్పోయింది.ఉత్తరప్రదేశ్ లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. దేశంలో అత్యధిక లోకసభ సీట్లు కలిగిన యూపీలో బీజేపీకి ఈ సారి ఓటర్లు చేదు అనుభవాలనే మిగిల్చారు. గతంలో మొత్తం 80 నియోజక వర్గలకు గానూ 2014 లో 71 స్థానాలు,2019లో 62 స్థానాలను గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో74 స్థానాలకు పోటీ చేసి కేవలం 33 స్థానాలను మాత్రమే బీజేపీ గెలుచుకో గలిగింది.అనూహ్యంగా సమాజ్ వాదీ పార్టీ కాంగ్రెస్ తో జతకట్టి బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలో సమాజ్ వాదీ పార్టీ బాగానే పుంజుకుంది. అటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ,ఇటు తెలంగాణ లోనూ బీజేపీ కి సమానంగా సీట్లు పెరగడం లౌకిక పార్టీలకు,లౌకిక వాదులకు ప్రమాద సూచికగా భావించాలి.ఈలోక్ సభ ఎన్నికల్లో ప్రజలు మోదీ ప్రభుత్వ పాలనకు, బీజేపీ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా దిమ్మ తిరిగే తీర్పునిచ్చారు.మోదీ పార్లమెంటులోనూ,బహిరంగ సభల్లోనూ "అబ్ కీ బార్ చార్ సౌ పార్ " అంటూ ఈ సారి 400 సీట్లు దాటుతాం అని చాలా ధీమాగా పలికిన మాటలను ప్రజలు పట్టించుకోలేదు. మతతత్వ, నిరంకుశ మోదీ అండ్ కోకు భారత ఓటర్లు కీలెరిగి వాత పెట్టారు. ఉన్న మెజార్టీని కూడా ఊడబెరికి, సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రుల మద్దతు కోసం వెంపర్లాడేలా చేశారు. బీజేపీకి గుండెకాయ లాంటి హిందీ బెల్టు రాష్ట్రాల్లో ఆ పార్టీకి కోలుకోలేని గట్టి ఎదురు దెబ్బ తగిలింది. అయోధ్య రాముడి పేరుతో బీజేపీ ఆడుతున్న రాజకీయాన్ని అయోధ్య ప్రజలే ఛీత్కరించి గట్టిగా బుద్ధి చెప్పారు. దక్షిణాదిలో కర్ణాటక లోనూ,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో కలిసి బీజేపీ బలం పెంచుకోవడం, ఒడిషా అసెంబ్లీలో మొన్నటివరకు మిత్రపక్షంగా ఉన్న బీజేడీని అణగదొక్కి అక్కడ అధికారం చేజిక్కించుకోవడం లౌకిక వాదులకు ఒకింత ఆందోళన కలిగించే పరిణామం. బీజేపీ మతవాదాన్ని దేశ ప్రజలు పట్టించుకోలేదు. తామ దయనందిన నిత్యజీవితంలో ఎదురయ్యే సాంఘీక, ఆర్థిక పరిస్థితులు అయిన నిరుద్యోగం, అధిక ధరలు, అవినీతి, దిగజారు తున్న జీవన ప్రమాణాలు మొదలైన సమస్యల పట్ల ఎక్కువ శ్రద్ధను కనపర్చారు.గత పదేళ్ళలో బీజేపీకి రెండు సార్లు అఖండ మెజార్టీ సమకూర్చి పెట్టినప్పటికీ ఈ ప్రధాన ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కేవలం ప్రజల ఐక్యతను,సహ జీవన సామరస్యతను, ప్రశాంత జీవితంలో అనవసర మత విద్వేషాలు రెచ్చగొట్టడ మే లక్ష్యంగా పని చేసిన బీజేపీ ప్రభుత్వానికి భారత ఓటర్లు గట్టిగా బుద్ధి చెప్పారు. తమ పార్టీ విధాన లోపాలను పార్లమెంటులోనూ,బయటా విమర్శలు చేసి ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు విపక్ష పార్టీ నేతలపై కక్షకట్టి కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఈడీ,ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థల స్థాయికి దిగజార్చి దుర్వినియోగం చేసి వాటితో దాడులు చేయించడం,బెధిరించి లొంగదీసుకోవటాన్ని ప్రజలు తిరస్కరించారు. ఈ దేశ ప్రజాస్వామ్యం జీవనం పైన, రాజ్యాంగ విలువల పైన మోదీ ప్రభుత్వ జరిపిన నిరంకుశ పాలనా పోకడలపై ప్రజల్లో గూడుకట్టుకున్న వ్యతిరేకతను ఈ తీర్పు ప్రతిబింబించింది. గత లోక్సభలో సొంతంగా 303 స్థానాలు కలిగిన బీజేపీ ఈ సారి 241 వద్దే ఆగిపోయింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి కూడా చావు తప్పి కన్నులొట్టబోయిన పరిస్థితి ఏర్పడింది. 2019లో ఎన్డీయే కూటమికి 353 సీట్లు లభిస్తే ఈ సారి 293 సీట్లతో సర్దుకోవాల్సివచ్చింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఎన్డిఏ సీట్ల సంఖ్య, ఓట్ల శాతం రెండు కూడా తగ్గాయి. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ముందుకొచ్చిన 'ఇండియా కూటమి' ఈ ఎన్నికలలో మంచి ఫలితాలనే సాధించిందనే చెప్పాలి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వామపక్షాల బలం గతంలో కన్నా ఈసారీ స్వల్పంగా మెరుగుపడింది. మొత్తం మీద ఈ తీర్పు మతోన్మాద, నిరంకుశ పార్టీలకు ఒక హెచ్చరిక అనే చెప్పాలి.మోది ఉపన్యాసాలు ఇవ్వటంలో ధిట్ట.ఆయన ఆవభావాలు అమోఘం.కానీ ,ఆయన అసలు నిజాలు చెప్పరు.ఆవిషయాన్ని 2014లో,2019 నమ్మి మోసపోయిన అనుభవం వారికుంది. అందుకే ఆయన ఎన్న గొప్ప పదవులు అలంకరించినా ప్రజలు ఆయన మాటలను విశ్వసించరు.అందుకే ఆయన అనేక ఆకర్షణీయ వాగ్దానాలు చేసినా ఆచరణలో ఆయన మాటల్లో నిజాయితీ లేకపోవటంతో ఈ దేశ ప్రజలు నమ్మటం మానేశారు. అవసరం ఉంటే ఎంత శత్రువుతోనైనా మాట్లాడతారు.లేకపోతే మొఖం కూడా చూడరు. ఈ విషయంలో అద్వానీకీ,మురళీ మనోహర జోషీ మొదలైన బీజేపీ సీనియర్ నేతలకు అనుభవమే. రోజుకు ఒక రకంగా మాట్లాడటం, మాట్లాడిన మాటల్లో కూడా అబద్దాలు ఎక్కువ. అందుకు ప్రజలు తగిన సమయం చూసి మొన్న జరిగిన సార్వత్రిక లోక సభ ఎన్నికల్లో సైలెంట్ గా గుణపాఠం చెప్పారు. భారత ఓటర్లలో నిరక్షరాస్యుల సంఖ్య ఎక్కువ గా ఉండవచ్చు. కానీ ప్రతి ఎన్నికల్లో వారు తమ విజ్ఞత ప్రదర్శించారు. ఎప్పుడు ఎవరికి ఏలా జవాబు చెప్పాలో వారికి బాగా తెలుసు. వారి విజ్ఞత కు కొలమానం ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించినందుకు ఆమెను ఘరంగా ఓడించారు. జనతా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు.కేసీఆర్,జగన్, మోదీ కి ఈ ఎన్నికల్లో తగిన రీతిన గుణ పాఠం చెప్పారు. నియంత పాలనకు చరమ గీతం పాడారు. ఇదే విషయాన్ని నిన్న మంగళవారం (4-6-2024 )నాడు వెల్లడైన18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ అధ్యాయంగా చెప్పుకోవచ్చు. ఈ ఎన్నికల సమయంలో మోదీ అనేక రోడ్ షోలు పెద్ద ఎత్తున ఆర్భాటంతో చేశారు.ఆయన దాదాపు 200 ఎన్నికల సభలో స్వయంగా ప్రసంగించారు.కేంద్ర మంత్రులను స్టార్ క్యాపేయినర్లుగ నియమించి అనేక మందిని పలుసార్లు రంగంలో దింపారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇచ్చారు.నిజానికి గత పదేళ్ళలో పత్రికా విలేకరులను దెగ్గరకు రానివ్వలేదు. ఇప్పుడు ట్రెండ్ తిరగబడటంతో ఎంపిక చేసిన జర్నలిస్టులతో ముందుగానీ వారు ఏమి అడగాలో నిర్ణయించి స్క్రిప్ట్ ప్రకారం ఒక తంతు నిర్వహించారు. గోదీమీడియా టీవీ చానల్స్, సోషల్ మీడియా కు తన హావభావాలతోనూ, వివిధ రంగు రంగుల డ్రస్సులతో ధ్యానముద్రలతో ఫొటో షూట్ కు సిద్ధమవుతారు. ఆయనకున్న ఈ ఫోటో షూట్ పిచ్చి మరో ఏ దేశాధి నేతల్లో కూడాచూడం. ప్రతిచోట ఆయన బొమ్మే దర్శనం కావాలి.ఆ ఫ్రేమ్ లో మరొకరు కనిపించ కూడదు. ఆయన నామస్మరణే ప్రతి చోట "మోదీ,మోదీ,మోదీ" అంటూ రీ సౌండ్ తో మారుమ్రోగాలి. ఆయన ప్రతి కదలికలో జనాన్ని విపరీతంగా ప్రభావితం చేయాలనుకునే యావ క్కువ.అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రతి చోట,ప్రతి సభలో "మోదీ గ్యారెంటీ" అనే తన పేరును తానే అనేక వందలసార్లు జపించారు. బీజేపీలో ఎందరో మంచి వక్తలు ఉన్నాసరే మోడీయే అసలైన స్టార్ క్యాంపెయినర్ గా దర్శనం ఇచారు. ఈ తంతు నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుండి మొన్న అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట వరకు తానొక్కడే అన్నట్టుగా ప్రతి ఫ్రేమ్ లో మోదీనే కనిపించారు. పదేపదే ఒకే మాటను పలు మార్లు చెబితే జనం మనో ఫలకం పై ముద్ర పడుతుందని భావించి "చార్ సౌ పార్" (400 పైగా) సీట్లు సాధిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. అలాగే కాంగ్రెస్కు ఈసారి కనీసం 50 సీట్లు కూడా రావని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.ఆయనను"పప్పు సుద్ద అని హేళనను పదే పదే చేశారు.మోదీ ఏది చెబితే దానిని ఏధా విధిగా నమ్మేస్తారనే భ్రమలో ఆయన ఉన్నారు. అందుకే విపక్షాల "ఇండియా కూటమి"కి ప్రజలు ఓటు వేస్తే వారు "మీ మంగళ సూత్రాలు లాక్కుంటారు.అవి వలసదారులైన ,అధిక సంతానం గల ముస్లిములకు పంచిపెడతారని" హిందువులను ముస్లింల పై చెడు భావం కలిగేలా విష ప్రచారం చేశారు. అలాగే 'రిచర్డ్ అటిన్ బరో ' మహాత్ముడిపై సినిమా తీయకముందు గాంధీ ఎవరో కూడా లోకానికి తెలియదని చెప్పిడానికి కూడా ఆయన వెనుకాడలేదు. అందుకే ఒక వ్యక్తి, ఒకే పాలన, ఒకే నాయకుడు, ఒకే ఎన్నికలు అంటూ కేంద్రీకృత వ్యవస్థగా భారతీయ సమాజాన్ని మార్చి వారికి మోదీనే తిరుగు లేని నాయకుడనే విగ్రహారాధన భావాన్ని బాగా ప్రచారం చేశారు.దానికి గోదీ మీడియాతో పాటు,వాట్సప్ యూనివర్సిటీ,సోషల్ మీడియా గ్రూపులు నిరంతరం ప్రచారం చేసి బీజేపీకి సహకరించాయి.అందుకే ఆయన "బయలాజికల్ గా తన తల్లికి పుట్టలేదనీ,తనది కారణ జన్మ అనీ దేవుడే తనను ఈ భూమి పైకి తన ప్రతినిధిగా పంపించాడనీ" మోదీ చెప్పుకున్నారు. ఇక ఆయన భక్తులు కూడా దానికి వంతపాడారు. "పూరి జగన్నాథుడే మోదీ భక్తుడని " బిజెపి అధికార ప్రతినిధి కూడా భజన చేశారు. పైగా మరో పెద్ద మనిషి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా గారు "మోదీ నాయకత్వంలో బీజేపీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందనీ అందుకనీ దానికి ఆర్ఎస్ఎస్ వంటి సంస్థ తో అవసరం లేదనీ" స్వయంగా ప్రకటించారు. అందుకే ఎక్కడ చూసినా మోదీ గ్యారెంటీ అనే చెబుతారే గానీ బీజేపీ హామీ గానో, ఎన్డీయే హామీగా చెప్పరు. ప్రధాని మోదీని ఇంటర్వ్యూ చేసిన జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు ఒక్కరు కూడా ప్రజల సామాజిక, ఆర్థిక,నిరుద్యోగ,రైతుల సమస్యలపై ఒక్క ప్రశ్న కూడా వేయలేదు. ఇండియాలో ప్రధాన మీడియా అదానీ చేతుల్లో బంధీ అయింది. ఈ మీడియాకు వెన్నెముక లేదు. అందరూ పిరికి పందలే. మోదీని ప్రశ్నించే దమ్మున్న వారు లేరు. ఉంటే అక్రమ ఈడీ,సీబీఐ దాడులే. జైళ్ళ లో అక్రమ కేసులతో నిర్బందించటమే. ఇదే మోదీ పదేళ్ళ పాలనా సారం. అందుకే ఈ మీడియా సంస్థలు ఫేక్ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించి దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350 కి పైగా సీట్లు వస్తాయనీ మోదీ భావించినట్లుగా 400 సీట్లు దాటిన ఆశ్చర్యపోనక్కరలేదని బాకా రొట్టాయి.బీజేపీ గతంలో సాధించిన 303 సీట్లను తిరిగి సాధిస్తుందనీ ప్రశాంత్ కిశోర్ బల్ల గుద్ది మరీ అనేక టివి ఛానళ్ళలో బలంగా వాదించాడు. ఇప్పుడు బిజెపి చరిత్ర తిరగబడింది. చంద్రబాబు,నితీష్ కుమార్ సహకారం పై ఆధారపడే పరిస్థితి మోదీ పాలనలో బీజేపీ కి వచ్చింది.మరో సారి దేశం సంకీర్ణ ప్రభుత్వ దిశగా పయనిస్తుంది.

# వ్యవసాయానికి "వ్యయ" సాయం అవసరం



సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. నాణ్యమైన పంటలను అత్యంత సమర్థవంతంగా పండించాలంటే వాటికి సరైన సమయంలో సరైన మొత్తంలో నీరు ఉండాలి. చాలా తక్కువ నీరు పంటలు వాడిపోవడానికి దారి తీస్తాయి. మొక్కలకు పోషకాలు సరిగా అందవు. దేశం మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం ఉపయోగించబడుతుంది నీతి ఆయోగ్ డేటా ప్రకారం గత సంవత్సరంలో దేశంలోని 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే దాదాపు 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో యేమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. అప్పుడు ఇక్కడ కూడా భూగర్భజలాలే శరణ్యం. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. ఈ జలాన్ని బోరుబావి నుండి మోటార్ల ద్వారా బయటకు తీసుకురావడానికి విద్యుత్ అవసరం. అన్ని ప్రాంతాలకు అన్ని రోజులలో నాణ్యమైన విద్యుత్ అందించాలంటే ప్రభుత్వాలకు కష్టంతో కూడుకున్న పని. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. దీనికి సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో సూర్యున్నుండి వచ్చే సౌరశక్తి ప్రధానం. ఒక గంటలో భూమిని తాకిన సూర్యుడి నుండి వచ్చే శక్తి ప్రపంచం మొత్తం ఒక సంవత్సరంలో వినియోగించే శక్తి కంటే ఎక్కువ !పంటల పెరుగుదల మరియు అభివృద్ధికి నీరు అవసరం. పంటలకు నీటిని సరఫరా చేసే విధానాన్ని నీటిపారుదల అంటారు. నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తిని ద్వారా పనిచేస్తాయి. సౌర ఫలకాలు సూర్యరశ్మిని విద్యుత్తుగా మార్చుతాయి. కంట్రోలర్లు మరియు సెన్సార్లు నేల తేమ స్థాయిలు, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పర్యవేక్షిస్తాయి, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా సమర్థవంతమైన నీటి వినియోగాన్ని నిర్ధారిస్తాయి. పంటలకు అత్యధిక నీటిపారుదల నీరు అవసరమయ్యే ఎండా కాలంలో సౌరశక్తి సమృద్ధిగా ఉంటుంది. పగటిపూట సూర్యుడు బలంగా ఉన్నప్పుడు పొలాలకు ఎత్తైన ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేయడం ద్వారా ఈ ఉచిత శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే రైతులు భారీ లాభాలను పొందవచ్చు.దీనికి సాంప్రదాయ విద్యుత్ అవసరం లేని కారణాన విద్యుత్ కోతలతో పని ఉండదు. విద్యుత్ బిల్లులను కట్టనవసరం లేదు. పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇంధనం అవసరం ఉండదు కావున పర్యావరణ అనుకూల మైనది. విద్యుత్ అందుబాటులేని కొండ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో నీటిపారుదల సాధ్యం చేస్తుంది. వరి పొలాలు, హార్టికల్చర్ పొలాలు, తోటలుకు అనుకూలం. సౌర నీటి పంపింగ్ వ్యవస్థలు మారుమూల ప్రాంతాలలో కూడా నీటిపారుదలని సాధ్యం చేస్తాయి. మన్నిక ఎక్కువ. సౌర ఫలకాల నాణ్యత సాధారణంగా 25 నుండి 30 సంవత్సరాల జీవితకాలం ఉంటుంది. నిర్వహణ ఖర్చులు తక్కువ. చదునైన భూభాగాల నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనువైనది. లోతైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనుకూలం. స్ప్రింక్లర్ సిస్టమ్లు నీటి పంపులకు శక్తినివ్వడానికి సౌర శక్తిని ఉపయోగించుకొని బిందువుల రూపంలో నీటిని పొలంలో పంపిణీ చేస్త పెద్ద వ్యవసాయ ప్రాంతాలకు అనుకూలం. బిందు సేద్యం ద్వారా నీటిని నేరుగా మొక్కలకు సరఫరా చేస్తాయి. బాష్పీభవనాన్ని తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేస్తాయి. కొండ ప్రాంతాలు, పరిమిత నీటి లభ్యత ఉన్న ప్రాంతాల పంటలకు ఉపయోగకరం. శుష్క, పాక్షికశుష్క ప్రాంతాలలో ముఖ్యమైన వనరు అయిన నీటిని సంరక్షించడంలో సహాయ పడుతుంది. నీటి వృధాను తగ్గిస్తుంది. భూగర్భ జలాలను కాపాడవచ్చు.రైతులు దూరం నుండి నీటిపారుదల వ్యవస్థలను పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. సమర్థవంతమైన మరియు స్థిరమైన నీటి నిర్వహణను అనుమతిస్తుంది.సౌరఫలకాలు, పరికరాలతో సహా సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థల పరికరాల ఖర్చు ఎక్కువగా ఉంటుంది. మేఘావృతమైన రోజులు లేదా రాత్రి సమయంలో ఈ పంపుల పనితీరు తగ్గుతుంది. సౌర ఫలకాలను సంస్థాపన కోసం అధిక స్థలం అవసరం కారణంగా సాగుభూమి కొంత వృధా అవుతుంది. కొంత మంది రైతులకు సోలార్ ఇరిగేషన్ యొక్క ప్రయోజనాలు లేదా సాంకేతికతను ఎలా పొందాలో తెలియకపోవచ్చు. నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందరికీ ఉండకపోవచ్చు. సవాళ్లను అధిగమించడానికి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం సహకరించాలి. సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థలు భారతదేశంలో స్థిరమైన వ్యవసాయానికి మంచి పరిష్కారాన్ని అందిస్తాయి.

జనక మోహన రావు దుంగ
8247045230

సూర్య

విజయవాడ
శుక్రవారం
7 జూన్ 2024



## మా యుద్ధంలో మీ జోక్యం తగదు

మాస్కో: ఉక్రెయిన్తో తాము చేస్తున్న యుద్ధంలో పాశ్చాత్య దేశాల జోక్యంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది అలాగే కొనసాగితే తమ మిత్రదేశాలను ఉసిగొల్పుతామని పరోక్షంగా హెచ్చరించారు. జర్మనీ తమ ఆయుధాలను ఉక్రెయిన్తో ప్రయోగింపజేస్తోందని ఆరోపించారు. దీన్ని చాలా ప్రమాదకరమైన చర్యగా అభివర్ణించారు. ఐదోసారి దేశ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత బుధవారం పుతిన్ తొలిసారి అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

**జర్మనీది మాపై ప్రత్యక్ష దాడే..:** జర్మనీ తమ ఆయుధాల ప్రయోగాన్ని నిలువరించకపోతే.. తామూ ఇతర దేశాలకు దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఛేదించ గల అస్త్రాలను సరఫరా చేస్తామని పుతిన్ అన్నారు. తద్వారా పాశ్చాత్య దేశాల్లోని లక్ష్యాలపై దాడి చేసేందుకు ప్రోత్సహిస్తామని హెచ్చరించారు. జర్మనీ కవ్వింపు చర్యల వల్ల మొత్తం అంతర్జాతీయ భద్రతకే ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇది తమ దేశంపై ప్రత్యక్ష దాడిగానే భావిస్తామని తెలిపారు. హక్కు తమకు ఉంటుందని పేర్కొన్నారు.

**అమెరికా అధ్యక్ష ఎన్నికలపై.. :** మరోవైపు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఇరు దేశాల మధ్య సంబంధాల్లో పెద్ద మార్పేమీ ఉండదని పుతిన్ స్పష్టం చేశారు. అగ్రరాజ్య ప్రజలు ఎవరిని ఎన్నుకున్నా.. వాళ్లతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ట్రంప్ దోషిగా తేలడంపై స్పందిస్తూ.. అంతర్గత రాజకీయ పోరులో భాగంగా న్యాయ వ్యవస్థను ఉపయోగించుకున్న ఫలితమేనని వ్యాఖ్యానించారు.

**అణ్వస్త్ర ప్రయోగంపై.. :** అణ్వస్త్ర ప్రయోగాలపైనా పుతిన్ స్పందించారు. తాము ఎప్పుడూ ముందస్తుగా అణుబాంబులను ఉపయోగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కానీ, ఇతర దేశాలు తమ భద్రతకు ముప్పు తలపెడితే మాత్రం ఎలాంటి చర్యలకు వెనుకాడబోమని తేల్చి చెప్పారు.



# ఫ్యామిలీతో సహా ప్రధాని మోడీతో పవన్ భేటీ

- ఆత్మీయ పలకరింపులు !
- రాజకీయాలకు సంబంధం లేని ఆత్మీయ సమావేశం



న్యూఢిల్లీ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రదాని మోదీతో సమావేశం అయ్యారు. ఆయన వెంట సతీమణి అన్నా లెజ్ నోవా, కుమారుడు అకీరానందన్ ఉన్నారు. ఎన్డీఏ కూటమి సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన పవన్ కల్యాణ్ అక్కడే ఉన్నారు. మరోసారి శుక్రవారం ఎన్డీఏ కూటమి సమావేశం జరగనుంది. ప్రధాని మోదీ సమయం ఇవ్వడంతో ఆయనతో మరోసారి సమావేశం అయ్యారు. కుటుంబాన్ని పరిచయం చేశారు. తన కుమారుడు అకీరాను కూా ప్రధానితో భేటీకి తీసుకెళ్లారు. అకీరా ఇటీవల పవన్ కల్యాణ్తో ఎక్కువగా కనిపిస్తున్నారు. చంద్రబాబు నాయుడుతో సమావశంలోనూ అకీరా కనిపించారు.

ఎన్డీఏ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. రెండు ఎంపీ సీట్లు ఉన్న జనసేన పార్టీ కూడా ఎన్డీఏలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కూడా ఢిల్లీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బుధవారం జరిగిన ఎన్డీఏ మీటింగ్లో కూడా పవన్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా ప్రధాని మోదీ నాయకత్వానికి మద్దతిస్తూ సంతకాలు కూడా చేశారు. మరోసారి శుక్రవారం ఎన్డీఏ సమావేశం జరగనుంది. కేంద్ర మంత్రి వర్గంలో జనసేన పార్టీకి కూడా చోటు దక్కుతుందని భావిస్తున్నారు.

ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే నూతన ప్రభుత్వంలో ఖచ్చితంగా జనసేన భాగస్వామ్యం ఉంటుందని పార్టీ అధినేత పవన్కళ్యాణ్ చెప్పారు. అయితే అదే సమయంలో జనసేన ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా అసెంబ్లీలోకి అడుగు పెడుతోందని, ఈ రెండింటి మధ్య టెక్నికల్గా ఎలా సాధ్యమో చూడాలని అంటున్నారు. అంటే ప్రతిపక్ష పాత్ర కూడా జనసేన పాటించాలనుకుంటోంది.

కేవలం రూపాయి జీతం తీసుకుంటాననే ఆర్భాటపు మాటలు కాకుండా ఓ ప్రజా ప్రతినిధిగా ఖజానా నుంచి సంపూర్ణ జీతం తీసుకుంటా.

దీనివల్ల తాము చెల్లించే పన్నుల నుంచి జీతం తీసుకుంటున్నందున పనులు ఎందుకు చేయవనే అధికారం ప్రజలకు ఉంటుంది. అందుకే సంపూర్ణంగా జీతం తీసుకొని అంతే సంపూర్ణంగా ప్రజల కోసం కష్టపడతానని స్పష్టం చేస్తున్నారు. యువతకు ప్రజాప్రతినిధులు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా జనసేన ప్రయాణం ఉంటుంది. రాష్ట్రానికి సంబంధించి ఎన్నో సమస్యలున్నాయి. వ్యక్తిగత దూషణలు లేకుండా కొత్త ఒరవడిని తెద్దాం. కొత్తగా నిర్మిస్తున్న జనసేన కార్యాలయం తలుపులు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేందుకు నిరంతరం తెరిచే ఉంటాయని క్యాడర్కు భరోసా ఇచ్చారు.

## మోడీ ప్రమాణ స్వీకారానికి
# ముయిజ్జుకు ఆహ్వానం



డిల్లీ: మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అందుకు ఈ ఆదివారం ముహూర్తం కుదిరిందని సమాచారం. దీనికి పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ అధినేతలు రానున్నారు. ఈరోజు అందరికీ అధికారిక ఆహ్వానాలు అందుతాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ను కేంద్రం ఆహ్వానించడం గమనార్హం. దౌత్యపరమైన ఒడుదొడుకులు కొనసాగుతోన్న తరుణంలో ఈ ఆహ్వానం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫలితాల అనంతరం ఎన్డీయే కూటమి విజయంపై ముయిజ్జు అభినందనలు తెలియజేసిన సంగతి తెలిసిందే. 2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోదీ, భాజపా, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం అని సందేశం పంపారు. మరిప్పుడు ఆయన భారత్లో పర్యటిస్తారో లేదో తెలియాల్సిఉంది. కాగా, 2014లో మోదీ మొదటిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో సార్క్ () దేశాల అధినేతలు హాజరైన సంగతి తెలిసిందే. 2019లో బిమ్స్టెక్ దేశాల నాయకులు ప్రమాణస్వీకారానికి వచ్చారు.

ఇదిలాఉంటే.. ఈ ఏడాది ప్రారంభంలో లక్షద్వీప్ ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయి. గతేడాది నవంబర్లో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటినుంచి భారత్తో సంబంధాలు అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. చైనా అనుకూల విధానాలను అవలంబిస్తూ.. ఆ దేశం భారత్కు దూరమవుతోంది. ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన గంటల వ్యవధిలోనే దేశం నుంచి భారత మిలటరీ దళాలు వెళ్లిపోవాల్సిందిగా గడువు విధించారు. ఇటీవలే ఈ ప్రక్రియ పూర్తయింది.

# ప్రతిపక్ష నేతగా రాహుల్..!

- సార్వత్రిక ఎన్నికల్లో బలం పుంజుకున్న ఇండియా కూటమి
- బీజేపీకి అనేక ప్రాంతాలలో గట్టి పోటీ
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలు
- లోక్సభలో ప్రతిపక్ష హెూదా



న్యూఢిల్లీ : తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలం పుంజుకుంది. అంతేకాదు కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి సైతం గట్టి పోటీ ఇచ్చింది. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలకు గెలుచుకుంది. దీంతో లోక్సభలో ఆ పార్టీ ప్రతిపక్ష హోదా లభించినట్లు అయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ పదవి చేపట్టాలంటూ ఆ పార్టీలోని నేతలు ఎక్స్ వేదికగా అభిప్రాయపడుతున్నారు. ఆ క్రమంలో వారి అభిప్రాయాలు.. కాంగ్రెస్ సీనియర్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. కాంగ్రెస్ పార్టీకే ఆ స్లాట్ వస్తుందని భావిస్తున్నానన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణిక్యం ఠాగూర్ స్పందిస్తూ.. లోక్సభలో రాహుల్ గాంధీ తమ నాయకుడిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల్లో ప్రజల మధ్యకు వెళ్లి రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగానన్నారు. తమ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులంతా ఇదే విధంగా కోరుకుంటారన్నారు. అయితే తమది ప్రజాస్వామిక పార్టీ అని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. ఇక కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వివేక్ తంఖా సైతం స్పందించారు. ఈ ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ ముందుండి నడించారన్నారు. ఆ క్రమంలో ఆయన సభలో పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. పార్టీ ఎంపీలు ఆ దిశగా ఆడుగులు వేసి.. ఆయన్ని నాయకులుగా ఎన్నుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లోక్సభలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉంటే తాము సైతం స్వాగతిస్తామని మహారాష్ట్ర ఎంపీ సంజయ్ రౌత్ స్పష్టం చేశారు. ఇక అమేఠీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలిచి గెలిచిన కేఎల్ శర్మ సైతం లోక్సభలో ప్రతిపక్షనేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు చేపట్టాలని ఆకాం క్షించారు. అలాగే ప్రియాంక గాంధీ సైతం ఎన్నికల్లో పోటీ చేసి.. పార్లమెంట్లోకి రావాలని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.

## ఆరు వారాలే యుద్ధం ఆపుతాం.!

- కాల్పుల విరమణపై నెతన్యాహు..
- ఇజ్రాయెల్



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం అసంపూర్తిగా ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఆరు వారాలే యుద్ధం ఆవుతామని, శాశ్వతంగా ఆపే ప్రసక్తే లేదని తెలిపారు. సోమవారం ఆయన పార్లమెంటు విదేశీ వ్యవహారాల రక్షణ కమిటీ ముందు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మన షరతులను పక్కనపెట్టి కాల్పుల విరమణకు అంగీకరించామన్న వాదన సరికాదు అని చెప్పారు. హమాస్ అంతం కూడా కాల్పుల విరమణలో భాగమేనని తెలిపారు. యుద్ధానికి సంబంధించిన మూడు లక్ష్యాలైన హమాస్ నాశనం, బందీల విడుదల, భవిష్యత్తులో గాజాతో ఎలాంటి ప్రమాదం లేకపోవడం నెరవేరకపోతే యుద్ధం ఆపే ప్రసక్తే లేదని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు. బైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం అసంపూర్తిగా ఉందని నెతన్యాహు చెప్పారు. బందీల విడుదల కోసం ఆరు వారాలే యుద్ధం ఆవుతామనీ ఆ సమయంలో చర్చలు ఉంటాయనీ అన్నారు ఇంకా చాలా వివరాలు ఉన్నాయనీ వాటిని బైడెన్ వెల్లడించలేదనీ చెప్పారు. ఎప్పుడైనా యుద్ధాన్ని ప్రారంభించే హక్కు మనకు ఉంటుంది అని ఆయన తెలిపారు. మరోవైపు సెంట్రల్ గాజాలో ఆదివారం రాత్ర ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 11 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గాజాలో ఇజ్రాయెల్ సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందంటూ అంతర్జాతీయ న్యాయ స్థానంలో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసులో భాగస్వామి అయ్యేందుకు అనుమతి కోరుతూ పాలస్తీనా దేశం పేరిట అధికారులు దరఖాస్తు పెట్టుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందంటూ అంతర్జాతీయ న్యాయస్థానంలో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసులో భాగస్వామి అయ్యేందుకు అనుమతి కోరుతూ పాలస్తీనా దేశం పేరిట అధికారులు దరఖాస్తు పెట్టుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న మరో నలుగురు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం సోమవారం తెలిపింది. వీరిలో ఒక వ్యక్తి మృతదేహం గాజా సరిహద్దుల్లో లభించిందని పేర్కొంది.

## క్రిమినల్ కేసులున్న వారూ ఎంపీలుగా ఎన్నికయ్యారు



కొత్తగా ఎన్నికైన 543 మంది ఎంపీలలో 251 మంది (46 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయని పోల్ హక్కుల సంఘం అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పేర్కొంది. వీరిలో 27 మందికి శిక్షలు కూడా పడ్డాయి. ఇలాంటి వారు 2014లో 185 మంది ఎంపీలుండగా(34 శాతం), 2009లో 162 మంది(30 శాతం), 2004లో 125 (23 శాతం) మంది లోక్సభకు ఎన్నికయ్యారు. అంటే 2009 నుంచి క్రిమినల్ కేసులు ఉన్నఎంపీల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. ఈ ఏడాది గెలిచిన 251 మంది అభ్యర్థుల్లో 170 మంది (31 శాతం) తీవ్రమైన నేరారోపణలు (అత్యాచారం, హత్య, హత్యాయత్నం, కిడ్నాప్) ఎదుర్కొంటున్నారు.

15 మంది ఎంపీలు ఐపిసి సెక్షన్ 376 కింద అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరో నలుగురిపై కిడ్నాప్కు సంబంధించిన కేసులున్నాయి. 43 మందిపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులున్నాయని ఏడీఆర్ నివేదిక పేర్కొంది. 2024 లోక్సభ ఎన్నికల్లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థికి గెలిచే అవకాశాలు 15.3 శాతం ఉండగా.. ఎలాంటి నేరారోపణలు లేని అభ్యర్థిలకు కేవలం 4.4 శాతం మాత్రమేనని విశ్లేషణలో తేలింది.

18వ లోక్సభకు బీజేపీ తరువున 240 మంది గెలిచారు. దీంతో ఆ పార్టీ దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇప్పుడు గెలిచిన బీజేపీ అభ్యర్థుల్లో 94 మందిపై(39 శాతం) క్రిమినల్ కేసులున్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ తరువున గెలిచిన 99 మంది అభ్యర్థుల్లో 49 మంది (49 శాతం) క్రిమినల్ కేసులున్నాయి. సమాజ్ వాదీ పార్టీకి చెందిన 37 మంది అభ్యర్థుల్లో 21 మంది (45 శాతం), టీఎంసీకి చెందిన 29 మందిలో 13 మంది (45 శాతం), డీఎంకేకు చెందిన 22 మందిలో 13 మంది (59 శాతం), టీడీపీకి చెందిన 16 మందిలో ఎనిమిది మంది (50 శాతం), శివసేన ఏడుగురు గెలిచిన అభ్యర్థుల్లో ఐదుగురు (71 శాతం)పై నేరారోపణలున్నాయి.

తీవ్రమైన కేసులున్న వారిలో 63 మంది (26 శాతం) బిజెపి అభ్యర్థులు కాగా, 32 (32 శాతం) మంది కాంగ్రెస్ అభ్యర్థులు,17 మంది (46 శాతం) ఎస్పి అభ్యర్థులు ఉన్నట్లు విశ్లేషణలో తేలింది. అలాగే ఏడుగురు (24 శాతం) టీఎంసీ అభ్యర్థులు, ఆరుగురు (27 శాతం) డీఎంకే అభ్యర్థులు, ఐదుగురు (31 శాతం) టీడీపీ అభ్యర్థులు, నలుగురు (57 శాతం) శివసేన అభ్యర్థులు తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ దిశగా తీన్మార్ మల్లన్న

- ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న
- సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 14,672 ఓట్ల ఆధిక్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు లో తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. నల్గొండలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఇప్పటివరకూ రెండు రౌండ్లు పూర్తయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ (తీన్మార్ మల్లన్న) భారీ ఆధిక్యంతో ముందంజలో ఉన్నారు. రెండో రౌండ్లో మల్లన్నకు 34,575 ఓట్లు వచ్చాయి. మరోవైపు, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి 27,573 ఓట్లు పోలయ్యాయి. దీంతో, మల్లన్నకు 7,002 ఓట్ల ఆధిక్యం వచ్చింది. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి 12,841 ఓట్లు రాగా, స్వతంత్ర అభ్యర్థి అశోక్కు 11,018 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకూ 1.92 లక్షల మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తవగా, రెండు రౌండ్లలో కలిపి మల్లన్నకు 70,785 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి 56,113 ఓట్లు పోలయ్యాయి. ప్రేమేందర్ రెడ్డికి 24,236 ఓట్లు వచ్చాయి. కాగా, మూడో రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ అభ్యర్థికి 1,06,304 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థికి 87,356, బీజేపీ అభ్యర్థికి 34,516 ఓట్లు వచ్చాయి.

# అందరినీ ఆశ్చర్యపరిచిన స్వతంత్ర అభ్యర్థి

### కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు..



నల్లగొండ : నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మూడో రౌండ్ పూర్తయ్యింది. మొదటి రౌండ్ లో 7,670 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యంలో ఉన్నారు. రెండో రౌండ్ లోనూ ఆయన ఆధిక్యంలో కొనసాగారు. రెండో రౌండ్ పూర్తయ్యే సరికి తీన్మార్ మల్లన్న 14,672 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ రౌండ్ లో ఆయనకు 34,575 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి 27,573 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 12,841 ఓట్లు వచ్చాయి. అయితే, స్వతంత్ర అభ్యర్థి అశోక్ ఆశ్చర్యపరిచారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో దాదాపుగా పోటీ పడుతున్నారు. రెండో రౌండ్ లో ఆయనకు 11,018 ఓట్లు వచ్చాయి.

మూడోరౌండ్ లో కూడా తీన్మార్ మల్లన్న ఆధిక్యంలోనే కొనసాగుతున్నారు. ఈ రౌండ్ పూర్తి అయ్యే సరికి ఆయనకు 1,06,304 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి 87,356 ఓట్లు వచ్చాయి. ప్రేమేందర్ రెడ్డికి 34,516, స్వతంత్ర అభ్యర్థికి 27,493 ఓట్లు వచ్చాయి.

నల్లగొండలోని దుప్పలపల్లి గిడ్డంగుల సంస్థ గోదాముల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్లను లెక్కిస్తున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాల్లో పోలైన 3.36 లక్షల బ్యాలెట్ పత్రాలను 25 చొప్పున మొదటగా కట్టలు కట్టారు. ఒక్కో హాల్లో 24 టేబుళ్ల చొప్పున మొత్తం 4 గదుల్లో 96 టేబుళ్లను ఏర్పాటు చేశారు.

కాగా, ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. అయితే, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి పోటీ చేసి గెలవడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మున్నూరు కాపు సంఘం నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్
- మున్నూరు కాపు కార్పొరేషన్కు 2వేల కోట్లు నిధులను కేటాయించాలి
- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కావుల కోసం ఏర్పాటుచేసిన మున్నూరు కావు కార్పొరేషన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుదిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులకు, తెలంగాణ ప్రభుత్వనికి, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కావు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంను తెలంగాణ మున్నూరు కావు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో వారిని విడివిడిగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు మున్నూరు కావు కార్పొరేషన్ పై రూపొందించిన విధివిధానాలను వారికి తెలంగాణ మున్నూరు కావు సంఘం అందజేసింది. మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు తెలంగాణ మున్నూరు కావు సంఘం నేతలతో భేటీ అయినప్పుడు, కార్పొరేషన్ ఏర్పాటుపై తెలంగాణ మున్నూరు కావు సంఘానికి ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కావు కార్పోరేషన్ ను ఏర్పాటు చేసినందుకు తెలంగాణ మున్నూరు కావు సంఘం తరవున పొన్నం ప్రభాకర్ ను వారి కార్యాలయంలో కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కావులకు విద్య, వ్యవసాయం, నైపుణ్యం అభివృద్ధిపై ఆరోగ్యం, జిల్లాలలో ఆత్మగౌరవ భవనాలు, నిత్య అన్నదాన సత్రాల నిర్మాణం, ఉద్యోగం మరియు వ్యాపారం మహిళా సాధికారత, వుస్తె మెట్టెలు, వికలాంగుల, అనాధ, బాలబాలికలు, వృద్ధుల సంక్షేమం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేలా నిధులను కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మున్నూరు కావు కార్పొరేషన్ విధి విధానాలపై తెలంగాణ మున్నూరు కావు సంఘం ఏర్పాటుచేసి రూపొందించిన నియమావళిని కొండా దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందజేశారు. అంతేకాకుండా 33 జిల్లా కేంద్రాలలో బాల బాలికల కోసం, కుల సంఘాల భవన నిర్మాణాల కోసం ఐదు కోట్లు, రెండు ఎకరాలు చొప్పున స్థలాన్ని కేటాయించాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్లకై మిలిటెంట్ పోరాటానికి సిద్ధం కావాలి : ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల న్యాయపరమైన రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కామారెడ్డి డిక్లరేషన్-సమగ్ర కులగణన అనే అంశంపై బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవకాశం ఇవ్వని ఆధిపత్య కుల పార్టీలు..కనీసం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా లేకపోవడం బాధాకరమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ఏం మాత్రం చిత్తశుద్ధి ఉన్నా..స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తేవాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేల్లో తేలిన బీసీల లెక్కల ఆధారంగానైనా ఆర్డినెన్స్ తెచ్చి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వొచ్చని అన్నారు. అయితే..ఎన్నాళ్ళు ప్రత్యేక అధికారులను పెట్టి గ్రామాలను పరిపాలించాలంటూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధం అవుతారని చెప్పారు. బీసీలను మరోసారి మోసగించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్న ఆయన..బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఎలాంటి కార్యాచరణ తీదుకున్నా.. తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఎలాంటి త్యాగలకైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సమగ్ర కులగణనతోపాటు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని రాజారాం యాదవ్ ప్రకటించారు. ఇక ఈ నెల 15న ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి బీసీ కుల, సంఘాల ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, ఎలక్ట్రానిక్ మీడియా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, అడ్వొకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బీసీ ఐక్యవేధిక చైర్మన్ కాటం నర్సిహ్మ యాదవ్ తదితరులు పాల్గొంటున్నారు.



# వచ్చే రెండు రోజులు తెలంగాణలో వర్షాలు

● చురుగ్గా కదులుతున్న నైరుతి రుతపవనాలు
● పలు చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు
● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతోన్నాయి. రెండు మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో పూర్తిగా వ్యాపించే అవకాశం ఉంది. దీంతో వచ్చే మూడు రోజుల్లో తెలంగాణతో పాటు ఏపీలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాలు ఇప్పటికే రాయసీమలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. దీంతో తిరుపతిలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 8.82 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. రుతుపవనాల కారణంగా బంగాళాఖాతం నుంచి భారీ మేఘాలు ఏపీ, తెలంగాణకు వచ్చే అకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో పలు జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉంది. శుక్రవారం వికారాబాద్, గద్వాల, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూలు, సంగారెడ్డి, ఆదిలాబాద్, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు కురిసే సమయంలో ఈదురుగాలులు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతంలో నైరుతి బంగాళాఖాతంలో ఆవహించిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రుతుపవనాలు చురుగ్గా కదిలే అవకాశం ఉందని వివరిస్తున్నారు.

బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మాదాపూర్, జూబ్లీహిల్స్, యూసఫ్ గూడ, మోతినగర్, బోరబండ, అయ్యప్ప సొసైటీ, హైటెక్ సిటీ ప్రాంతాల్లో వర్షం కురిసింది.

# పార్టీలు మార్చినా తల రాత మారలేదు

## జంపింగ్ జిలానీలకు తప్పని ఓటమి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎన్నికలకు ముందు.. నాయకులు సహజంగానే పార్టీలు మారుతుంటారు. ఒక పార్టీలో వ్యతికత ఉందని.. ఆ పార్టీ పట్ల ప్రజలకు ఆదరణ తగ్గిందని భావించినప్పుడు సహజంగానే నాయకులు పార్టీలు మారుతుంటారు. ఎన్నికలకు ముందు ఇలా.. ఎక్కువగా జరుగుతుంది. అయితే.. ఇలా మారి గెలిచిన వారు కూడా.. ఉన్నారు. కానీ, తాజాగా జరిగిన ఎన్నికల్లో మాత్రం పార్టీలు మారినా.. ఓటమిని తప్పించుకోక పోవడం గమనార్హం. ముఖ్యంగా తెలంగాణల ఈ పరిస్థితి ఎక్కువగా కనిపించింది. ఇక్కడ ఎన్నికలకు ముందు.. బీఆర్ ఎస్ పరిస్థితి బాగోలేదని నాయకులు ఓ అంచనాకు వచ్చారు. దీంతో ఎవరికి వారు.. తమ అవకాశం బట్టి.. పార్టీలు మారారు. సీట్లు కూడా దక్కించుకున్నారు. ఉదాహరణకు వరంగల్ పార్లమెంటును సీటు ను బీఆర్ ఎస్ పార్టీ కన్ఫర్మ్ చేసిన తర్వాత కూడా... కడియం కావ్య .. ఆ సీటు తనకు వద్దంటూ... అధికార పార్టీ కాంగ్రెస్లో చేరి..అదేసీటును దక్కించుకున్నారు. అయితే.. ఆమె విజయం దక్కించుకున్నారు. ఇలానే మరికొందరు పార్టీలు మారి టికెట్లు దక్కించుకున్నా.. ఓడిపోయారు. ఇలాంటి వారిలో బీబీ పాటిల్ ఒకరు.. ఈయన బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీగా గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. కానీ, తాజా ఎన్నికలకు ముందు బీజేపీ పంచన చేరారు. ఈ పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చింది. కానీ, ఓడిపోయారు. అలాగే ఆరూరి రమేష్.. బీఆర్ ఎస్లో కీలక నాయకుడు. కానీ, ఆ పార్టీపై అపనమ్మకంతో ఆయన కూడా... బీజేపీలో చేరి.. వరంగల్ నుంచి పోటీ చేశారు.. కానీ, కాంగ్రెస్ అభ్యర్థి కావ్య చేతిలో ఓడిపోయారు.

సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా.. విజయం దక్కించుకోలేక పోయారు. చేవెళ్ల బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రంజితడ్డి కూడా పరాజయం పాలయ్యారు. కాంగ్రెస్ లో చేరిన ఆయన టికెట్ తెచ్చుకున్నా.. ప్రజల ఓట్లు మాత్రం దక్కించుకోలేక పోయారు. ఇక, 2019లో బీఆర్ఎస్ నుంచి నాగర్కర్నూల్ ఎంపీగా గెలిచిన రాములు ఈ సారి బీజేపీ తరఫున తన కుమారుడు భరత్ను పోటీకి పెట్టినా... ప్రజలు ఆయనను ఆదరించలేదు కీలకమైన మల్కాజిగిరిలోనూ.. బీఆర్ ఎస్ ఓడిపోయింది. ఇక్కడ అసెంబ్లీ స్థానాలు మెజారిటీగా బీఆర్ ఎస్ దక్కించుకున్నా.. ఎంపీ స్థానంలో మాత్రం చతికిల పడింది. నాగర్ కర్నూలు నుంచి బీఎస్పీ ఒకప్పటి అధ్యక్షుడు మాజీ ఐపీఎస్.. ఆర్ ఎస్ ప్రవీణ్ బీఆర్ ఎస్ తరఫున పోటీ చేసినా..ఆయనను ప్రజలు పట్టించుకోలేదు. ఇక, బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన రంగారెడ్డి జెడ్పీ చైర్పర్సన్ సునీతా మహేందర్రెడ్డిని



కూడా ఓడించారు. ఇక, బీజేపీలో చేరితే గెలుపు ఖాయమని అంచనా వేసుకున్న గోమాస శ్రీనివాస్ కూడా.. కాంగ్రెస్ను వదిలి వచ్చారు. పెద్దపల్లి నుంచి పోటీ చేశారు. కానీ, ఆయనా ఓడిపోయారు. ఇక, సీతారాం నాయక్ పరిస్థితి కూడా.. ఇలానే ఉంది. ఈయన బీఆర్ ఎస్ నుంచి బయటకు వచ్చి.. బీజేపీని నమ్ముకున్నారు. కానీ, మహబూబాబాద్లో ఓడిపోయారు.

## చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ అభినందనలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఏపీలో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని, విభజన చట్టానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు. గురువారం మధ్యాహ్నం మహబూబాబాద్ నియోజకవర్గ ఫలితాలపై సమీక్ష జరిగింది. మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విప్ రాంచంద్ర నాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. అదే సమావేశం నుంచి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడారు.

# కాంగ్రెస్ ఆరు నెలల పాలన విఫలం

## రేవంత్ సర్కార్పై ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ఆరు నెలల పాలన విఫలమైందని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. లోక్సభ ఎన్నికల ఫలితాల విషయంలో బీఆర్ఎస్పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్కు చేతకాక బీఆర్ఎస్ మీద ఆరోపణలు చేస్తున్నారు. కొడంగల్లో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు తేడా ఉందన్నారు. రేవంత్ రెడ్డికి వచ్చిన ఓట్లలో 24 వేలు బీజేపీకి వెళ్లాయి. సీఎం సొంత జిల్లాలో బీజేపీని గెలిపించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుకు వచ్చిన ఓట్లు ఎవరికి పడ్డాయి. 18 నుంచి 20 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సీట్లలో ఓట్లు ఎందుకు తగ్గాయి. రేవంత్ రెడ్డి పరిపాలన బాగుంటే 16 సీట్లు గెలిచేవాళ్లు కదా..? రేవంత్ సిట్టింగ్ సీటు మల్కాజ్గిరిలో కాంగ్రెస్ ఓడిపోయింది. ప్రజల తీర్పుని శిరసావహిస్తాం. కాంగ్రెస్ నేతలు ఎందుకంత మిడిసిపడుతున్నారు. బీజేపీకి అవయవదానం చేసింది కాంగ్రెస్ మంత్రులు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలి అని ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు.



## ప్రధాని రేసులో సారు

# ఖాతా తెరవని కారు

● పార్టీ చరిత్రలో తొలిసారి సున్నా ● ఏపీలో వై నాట్ 175 వైసీపీకి ఏమయ్యింది
● ఈ రెండు పార్టీలు తిరిగి లేవాలంటే చాలా గట్టి ప్రయత్నాలే జరగాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ వ్యాప్తంగా జరిగిన లోక్సభ ఎన్నికల ఫలితాలు ఏ పార్టీని ఎంత ప్రభావితం చేశాయో తెలియదు కానీ.. తెలుగు రాష్ట్రాల్లో రెండు పార్టీలను చాలా గట్టి దెబ్బకొట్టాయి. అవే తెలంగాణలో బీఆర్ఎస్,, ఏపీలో వైసీపీ. తెలంగాణలో ఆరేడు నెలల కిందటి దాకా అధికారంలో తిరుగులేదని భావించిన బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి జారిపోయింది.. తెలంగాణలోని 17 ఎంపీ సీట్లలో డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన బీఆర్ఎస్కు ఒక్క సీటు దక్కక పోవడంతో గులాబీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. పార్టీ క్యాడర్ను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ నేతలు తంటాలు పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్ట పోయిన చందంగా ప్రతిపక్ష హోదాకే పరిమితమైన బీఆర్ఎస్ ప్రస్తుతం జరిగిన లోక్సభ ఎన్నికల్లో ఘోర ఓటమిని చవి చూసింది. ఇక ఏపీలో వై నాట్ 175 అంటూ వెళ్లిన వైసీపీ 11 సీట్లకే పరిమితం అయిపోయింది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు తిరిగి లేవాలంటే చాలా గట్టి ప్రయత్నాలే జరగాలి. వైసీపీని ముంచింది వాలంటీర్లేనంటోన్న వైసీపీ నేత. బీఆర్ఎస్ జీరో తెలంగాణలో 8 సీట్ల చొప్పున గెలుచుకుని కాంగ్రెస్, బీజేపీ సేఫ్ జోన్ లోకి వెళ్లిపోయాయి. పైకి చూస్తే గతంలో కంటే రెట్టింపు సీట్లతో బీజేపీనే ఎక్కువ లాభం పొందింది. కాంగ్రెస్ 3 సీట్ల నుంచి 8కి చేరింది. ఇక అత్యంత నష్టపోయింది బీఆర్ఎస్ పార్టీనే. కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. ఓ దశలో ప్రధాని పదవి రేసులో ఉన్నట్లుగా చెప్పుకొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఇది ఊహించని పరాజయమే. కాళేశ్వరం కూలి, కూతురు కవిత జైలు పాలై, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడి, ఫోన్ ట్యాపింగ్ వెంటాడుతూ ఉండగా లోక్ సభ ఫలితాలు పుండు మీద కారం చల్లాయి. 2001లో బీ(టీ)ఆర్ఎస్ ను స్థాపించాక 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని వెళ్లింది ఆ పార్టీ. ఐదుచోట్ల పోటీ చేసి అన్నింట్లోనూ గెలిచింది. 2009లో మాత్రం మహా కూటమి అంటూ టీడీపీ, లెఫ్ట్ పార్టీలతో కలిసి వెళ్లి 2 ఎంపీ సీట్లే నెగ్గింది. 2014లో తెలంగాణ ఖరారయ్యాక ఎన్నికలు జరగ్గా.. 11 చోట్ల గెలిచింది. 2019లో మాత్రం సారు.. కారు.. పదహారు అంటూ వెళ్లి బొక్కా బోర్లా పడింది. సొంత కూతురు కవితనే నిజామాబాద్ లో ఓడింది. 9 సీట్ల దగ్గర ఆగిపోయింది.

ఇక ఈ ఎన్నికల్లో ఖతానే తెరవలేకపోయింది. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి కంటే బీఆర్ఎస్ ఓడిన తీరే అవమానకరంగా ఉంది. 17 సీట్లలోనూ పోటీ చేసిన ఆ పార్టీ రెండింటిలోనే రెండో స్థానంలో నిలిచింది. 14 చోట్ల మూడో స్థానానికి పడిపోయింది. హైదరాబాద్ లో అయితే నాలుగో స్థానం. సాంకేతికంగా 16.68 శాతం ఓట్లు కనిపిస్తున్నా.. అవన్నీ మెదక్ వంటి బలమైన నియోజకవర్గాల్లో అధికంగా పోలైనందున వచ్చినవే. చివరగా చెప్పేదేమంటే.. తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్ వేగంగా పడిపోతోంది.

# తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీజేపీ

● రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధికారాన్ని చేపడతాం
● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిష్ణనెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్సభ ఎన్నికల్లో సికింద్రాబాద్లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డి అన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. రాష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిష్ణనెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇటీవల ఏపీ()లో చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రానున్న రోజుల్లో తెలంగాణలో

# అధికారంలోకి రావడం ఖాయం

● కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తూ ముందుకు సాగుతాం
● పార్టీలు వేరైనప్పటికీ రాష్ట్రాభివృద్ధికి పాటుపడతామని స్పష్టీకరణ
● బీఆర్ఎస్ తెలంగాణను పూర్తిగా అప్పుల్లోకి నెట్టి వెళ్లిపోయిందని ఆగ్రహం ● మెదక్లో బీఆర్ఎస్ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు ● చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రానున్న రోజుల్లో తెలంగాణలో తాము అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తూ తాము ముందుకు సాగుతామన్నారు. పార్టీలు వేరైనప్పటికీ రాష్ట్రాభివృద్ధికి పాటుపడతామన్నారు. బీఆర్ఎస్ తెలంగాణను పూర్తిగా అప్పుల్లోకి నెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా గెలవలేదని వ్యాఖ్యానించారు.లోక్ సభ ఎన్నికలలో దేశంతో పాటు తెలంగాణలోనూ మోదీ గాలి వీచిందని అందుకే తమకు అత్యధిక మెజార్టీ వచ్చిందని పేర్కొన్నారు. పోలీసులు ఎన్నికల సమయంలో బాగా పని చేశారని కితాబునిచ్చారు. అందుకే ఎన్నికలు నిజాయతీగా జరిగాయన్నారు. మద్యం, డబ్బుల పంపిణీ ప్రభావం ఈ ఎన్నికల్లో అంతగా పని చేయలేదన్నారు. ఇదే ఊపుతో సర్పంచ్, స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పని చేస్తామన్నారు.

# ఎమ్మెల్సీ ఉపఎన్నిక... ఓట్ల లెక్కింపుపై రాకేశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

● మూడో రౌండ్లో ఓట్ల లెక్కింపు తారుమారు చేశారు ● ఏకపక్షంగా ఓ అభ్యర్థికి మెజార్టీని ప్రకటించారని ఆగ్రహం
● రిటర్నింగ్ అధికారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి ● బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపుపై బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మూడో రౌండ్లో ఓట్ల లెక్కింపును తారుమారు చేశారని ఆరోపించారు. ఏకపక్షంగా ఓ అభ్యర్థికి మెజార్టీని ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడో రౌండ్ను మరోసారి లెక్కించాలని డిమాండ్ చేశారు. ఒక అభ్యర్థికి మేలు చేసే విధంగా కౌంటింగ్ జరుగుతోందని ఆరోపించారు. కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు లేకుండా లీడ్ ప్రకటించారన్నారు.తమ సందేహాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా



వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించలేదని ఆరోపించారు. అతనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. మూడో రౌండ్ వివరాలు అడిగితే పోలీసులు బయటకు నెట్టారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ పైన తమకు నమ్మకముందని వ్యాఖ్యానించారు. సాయంత్రం వరకు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపునకు సంబంధించి మూడు రౌండ్ల లెక్కింపు పూర్తయింది. మొదటి ప్రాధాన్యత ఓట్లలో 2,64,216 ఓట్లను వ్యాలిడ్ ఓట్లుగా గుర్తించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,06,234 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి 87,356 ఓట్లు, బీజేపీకి 34,516 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్కు 27,493 ఓట్లు వచ్చాయి.

# సమస్యలపై దృష్టి సారించిన కాంగ్రెస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; గత పదేళ్లుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండి సమస్యలను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ నేతలు ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె పి హెచ్ బి డివిజన్ 114 యందు పలు సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధంరాజు ఆధ్వర్యంలో కూకట్ పల్లి యోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తేవడం జరిగింది. ప్రధానంగా హౌస్ లో అతిపెద్ద కాలనీ పేరు అందిన కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ఎంతో ప్రతిష్టాత్మకమైన రమ్య గ్రౌండ్ ప్రహరీ కూడా పూర్తి దీనావస్థితిలో ఉందని, తక్షణమే దానికి మరమ్మతులు చేయకపోతే పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. అదేవిధంగా రమ్య గ్రౌండ్ లోన బాత్రూంలో పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయని తక్షణమే వాటికి మరమ్మత్తులు చేయాలని కోరడం జరిగింది. కేపిహెచ్బి కాలనీలోని తొమ్మిదో ఫేసు మెయిన్ రోడ్ మీద ఉన్న మున్సిపల్ పార్క్ గత దశాబ్ద కాలంగా ఆదరణకు నోచుకోకుండా చెత్తతో నిండిపోయిం దని వెంటనే మున్సిపల్ అధికారులు లు పార్కును తిరిగి ఉపయోగించే రీతిలో తయారు చేయాలని కోరడం జరిగింది.

ముఖ్యంగా కెపిహెచ్బి 6వ ఫేస్ సర్దార్ పటేల్ నగర్ లోని మోడల్ రైతు బజార్లను పూర్తిగా నిర్వీర్యం చేసి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు దార దత్తం చేసి, దాని ద్వారా వచ్చే కిరాయిలను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు చేరడం జరుగుతుంది.

ఇందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని నాయకులు తెలిపారు.తక్షణమే నియోజకవర్గ ఇన్చార్జి అయిన బండి రమేష్ ఈ విషయాల్లో జోక్యం చేసుకొని సత్వర న్యాయం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావు, సురేష్, రాజేష్, సుబ్బు, వనజ, వీణ, సుజాత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలకు విద్యాశాఖ ఆమోదం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత సెప్టెంబర్ లో బదిలీ అయి రిలివ్ కానీ వారందరినీ రిలివ్ చేయుటకు గాను విద్యాశాఖ అనుమతి కోరుతూ కమీషనర్ కార్యాలయం ద్వారా రాసిన లేఖకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆమోదం పొందిందని టి పి టి ఎఫ్ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ తెలిపారు. గురువారం కమీషనర్ కార్యాలయానికి చేరుతుందని ఒకటి రెండు రోజుల్లో రిలివింగ్ చేయుటకు డి.ఇ.ఓ లకు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలిపారు.

# నేటి నుంచి ప్రజావాణి పునఃప్రారంభం

● లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా
● మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభం
● ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

## దోస్త్ ఫస్ట్ ఫేజ్లో 76,290 మంది

# విద్యార్థులకు సీట్ల కేటాయింపు

తెలంగాణ బ్యూరోప్రతినిది: డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కేటాయించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించి ఫేజ్-1లో 76,290 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఆర్ట్స్ గ్రూపుల్లో 7,766 మందికి, కామర్స్ గ్రూపుల్లో 28,655, లైఫ్ సైన్సెస్ గ్రూపుల్లో 15301, ఫిజికల్ సైన్సెస్ గ్రూపుల్లో 14964, డేటా సైన్స్ గ్రూపుల్లో 2502, డీ ఫార్మసీ గ్రూపుల్లో 90, ఇతర గ్రూపుల్లో 7012 మంది విద్యార్థులు సీట్లు పొందారు. ఫేజ్-1లో మొత్తం 1,04,784 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,066 డిగ్రీ కాలేజీలుండగా, వీటిల్లో 4,49,449 సీట్లున్నాయి. వీటిలో 135 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా, 86 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలున్నాయి. నిరుడు 3,89,049 సీట్లుంటే 2.05లక్షల సీట్లు నిండాయి. ఈ ఏడాది నాలుగు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో ప్రవేశపెట్టిన సెక్టార్ స్కిల్ కోర్సులను పలు కాలేజీల్లో విస్తరించారు. ఈ ఏడాది జూలై 8 నుంచి ఫస్టియర్ క్లాసులు ప్రారంభమవుతాయి.

# ఎన్నికలలో బదిలీ అయిన తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు పంపించాలి

● పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలి ● సీసీఎల్ఏ నవీన్ మిట్టల్కు తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఆదేశాలతో బదిలీ అయిన తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు పంపించాలని సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ను తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) కోరింది. ఈ మేరకు టీజీటీఏ ప్రతినిధులు గురువారం నవీన్ మిట్టల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకే జిల్లాలో మూడేళ్ల కంటే ఎక్కువ కాలంగా పని చేస్తున్న, సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్లను బదిలీ చేయాల్సిందిగా అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ ఆదేశించినట్టు తెలిపారు. ఈ మేరకు అనేకమంది తహశీల్దార్లు వారు పని చేస్తున్న జిల్లాల నుంచి చాలా దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీరంతా పిల్లల చదువులు, తల్లిదండ్రుల వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా కుటుంబాలను తాము పని చేస్తున్న దూర ప్రాంతాలకు తీసుకెళ్లలేకపోతున్నట్టు వివరించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికలు కూడా ముగిసినందున తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 2009 ఎన్నికల నుంచి ఇలా ఎన్నికల ప్రక్రియలో భాగం గా బదిలీ అయిన తహశీల్దార్లను ఎన్నికలు పూర్తి కాగానే తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేస్తున్న విషయాన్ని సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.రాములు, జనరల్ సెక్రటరీ పాక రమేష్, సెక్రటరీ, జనరల్ పూల్ సింగ్ చౌహాన్, మహిళా ప్రెసిడెంట్ రాధా, ట్రెజరర్ శ్రీనివాస్ శంకర్, తహసీల్దార్లు ఇలియాస్ అహ్మద్, పుష్పమి, లావణ్య, శంకర్, శ్రీదేవి, సరిత, విశ్వనాద్, టి.భీమయ్య, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 18వ లోక్‌సభలో
# నారీశక్తి



**అవనిలో సగం కానీ దక్కని ఫలితం**

**గతంలో కన్నా తక్కువ మహిళలు ఎన్నికైన వైనం**

**తృణమూల్ నుంచి 11 మంది చట్టసభకు**

ఆకాశంలో సగం... జనాభాలో సగం అని మహిళలను చెబుతారు. కానీ రాజకీయ అవకాశాల్లో మాత్రం సగం లభించడం లేదు. మహిళా రిజర్వేషన్‌ను చట్టంగా తీసుకొచ్చినా ఆ చట్టం ఇప్పుడే అమల్లోకి రావడం లేదు. దీంతో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు అతి తక్కువగా అవకాశాలు ఇవ్వగా.. అవకాశాలు పొందిన మహిళలను ఓటర్లు ఆదరించలేదు. దీంతో తాజాగా పార్లమెంట్‌కు ఎన్నికైన సభ్యుల్లో మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి 5 మంది తక్కువగా లోక్‌సభకు ఎన్నికయ్యారు.



(from left) Sharmila Sarkar, Kakoli Ghosh Dastidar, Rachna Banerjee, Sajda Ahmed, Mahua Moitra, Pratima Mondal, Satabdi Roy, Mala Roy, Saayoni Ghosh, June Maliah and Mitali Bag

## దీదీదే ఘనత

దేశంలో అత్యధిక మంది మహిళా ఎంపీలను లోక్‌సభకు పంపిన రాష్ట్రంగా పశ్చిమబెంగాల్ నిలిచింది. బెంగాల్ నుంచి గెలిచిన 11 మంది మహిళా ఎంపీలూ టీఎంసీ వారే కావడం విశేషం . ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (7), ఉత్తర్రపదేశ్ (7), మధ్యప్రదేశ్ (6), మహారాష్ట్ర, తమిళనాడులు ఐదు చొప్పున ఉన్నాయి. ఇంతలో, ఈసారి ఎన్నుకోబడిన మహిళలు లేని ఏకైక ప్రధాన రాష్ట్రం కేరళ.భారత లోక్సభ చరిత్రలో అత్యధికంగా 17వ లోక్‌సభకు 78 మంది మహిళా ఎంపీలు ఎన్నికయ్యారు. దక్షిణాఫ్రికాలో 46 శాతం, యునైటెడ్ కింగ్డమ్లో 35 శాతం, అమెరికాలో 29 శాతం మంది మహిళా ఎంపీలు ఉన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, 2023ను లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన మొదటి సాధారణ ఎన్నికలు ఒహిస్. ఇంకా అమల్లోకి రాని ఈ బిల్లు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఖచ్చితంగా చెప్పాలంటే, 2024 ఎన్నికలలో స్వల్ప తగ్గుదలకు ముందు, దిగువ సభలో మహిళా ఎంపీల సంఖ్య నెమ్మదిగా, కానీ స్థిరంగా, పెరుగుదలను చూసింది. 2014లో ఎన్నికైన 16వ లోక్‌సభలో మహిళా ఎంపీల ప్రాతినిధ్యం 62 (సభ మొత్తం బలంలో 11.4%), 2009లో ఎన్నికైన 15వ లోక్సభలో 58 (10.7%), 45 (8.3%) 2004 ఎన్నికలలో మహిళలు, 1991 ఎన్నికలలో 49 (9%) మంది ఎన్నికయ్యారు.

దేశంలోని మొత్తం 543 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. జూన్ 4వ తేదీన వెలువడిన ఫలితాల్లో బీజేపీ అత్యధిక స్థానాలు, కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించిన విషయం తెలిసిందే. మరోసారి అధికారంలోకి ఎన్డీయే కూటమి రాబోతున్నది. అవన్నీ సరే కానీ వెలువడిన ఫలితాల్లో మహిళలు అతి తక్కువగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. అన్ని పార్టీల నుంచి చాలా తక్కువ స్థాయిలో మహిళలు లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. 18వ లోక్‌సభకు 73 మంది మహిళలు ఎన్నికవడం ఆందోళన కలిగించే విషయం. మొత్తం ఎంపీల్లో 13.44 శాతం మాత్రమే మహిళా ఎంపీలు ఉన్నాయి. 2019 ఎన్నికలతో పోలిస్తే 5 మంది తక్కువగా ఎన్నికయ్యారు. అప్పుడు 78 మంది మహిళలు లోక్‌సభకు వచ్చారు. 14 శాతం ఉన్న మహిళా ఎంపీలు 13.44 శాతానికి తగ్గారు.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడ్డారు. బీజేపీ లోక్‌సభకు అత్యధికంగా 69 మంది పోటీలో నిలబడగా.. వారిలో సగానికి కన్నా తక్కువగా 30 మంది ఎంపీగా గెలిచారు. ఇక కాంగ్రెస్ లోక్‌సభకు 41 మంది ఎన్నికల బరిలో నిలవగా కేవలం 14 మంది మహిళలు మాత్రమే లోక్ సభకు ఎన్నికయ్యారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, డీఎంకే నుంచి ముగ్గురు, జేడీయూ, ఎల్జేపీ (ఆర్) నుంచి ఇద్దరు చొప్పున మహిళలు లోక్‌సభకు వచ్చారు.

## నారీశక్తి వందన్ చట్టం ఆలస్యం



మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తూ గతేడాది భారత ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. నారీ శక్తి వందన్ అధిన్యాయం పేరిట చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టానికి పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రపతి కూడా ఆమోదించారు. కానీ ఆ చట్టం అమలు రూపంలోకి రాలేదు. భారత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలవుతుందని ఓ మెలిక పెట్టింది. దీంతో తాజాగా జరిగిన ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు దక్కలేదు.

పద్దెనిమిదో లోక్‌సభకు మొత్తం 74 మంది మహిళా ఎంపీలు ఎన్నికయ్యారు. 543 మంది సభ్యులు గల లోక్‌సభలో మహిళా ఎంపీలు 13.62 శాతం మాత్రమే. ఈ 74 మందిలో 30 మంది గత లోక్‌సభలోనూ సభ్యులు కాగా, ఒకరు రాజ్యసభ సభ్యురాలు ఉన్నారు.




బాలీవుడ్ నటి కంగనా రనౌత్, లాలూ కూతురు మీసా భారతి తొలిసారిగా నెగ్గి దేశం దృష్టిని ఆకర్షించారు. సమాజ్‌వాది పార్టీ నుంచి 25 ఏళ్ల ప్రియా సరోజ్ (మచిలీషహర్), 29 ఏళ్ల ఇర్కా చౌదరి (కైరానా)లు లోక్‌సభకు ఎన్నికైన అతిపిన్న వయసు మహిళా ఎంపీలు. ఈసారి ఎన్నికైన ప్రముఖ మహిళా ఎంపీలలో కాంగ్రెస్‌కు చెందిన కుమారి సెల్జా, బీజేపీకి చెందిన కంగనా రనౌత్, హేమ మాలిని, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన డింపుల్ యాదవ్, ఇక్రా చౌదరి ఆర్జేడీకి చెందిన మిసా భారతి, టీఎంసీకి చెందిన మహువా మహువా మొయిత్రా, డీఎంకేకు చెందిన కనిమొళి కరుణానిధి, మరికొందరు ఉన్నారు.తాజా ఎన్నికలలో ఎన్నికైన మహిళా ఎంపీలలో ఇద్దరు యువ ఎంపీలలో కూడా ఉన్నారు - ఉత్తరప్రదేశ్‌లోని మచ్లిషహర్ నుండి ఎన్నికైన సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రియా సరోజ్ (25), రాజస్థాన్‌లోని భరత్‌పూర్ నుండి కాంగ్రెస్‌కుత చెందిన సంజనా జాతవ్ (25).అయితే, ఈసారి ఓడిపోయిన పార్లమెంటేరియన్‌లలో అమేథీ ప్రస్తుత ఎంపీ స్మృతి ఇరానీ, సుల్తాన్‌పూర్ ఎంపీ మేనకా గాంధీ ఉన్నారు.పశ్చిమ బెంగాల్‌లోని బరాసత్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన టీఎంసీకి చెందిన కకోలి ఘోష్ దస్తిదార్, పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం విస్తృత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకముందే మా నాయకుడు రాష్ట్ర లేదా సాధారణ ఎన్నికలలో ఎక్కువ మంది మహిళలను అనుభవిస్తున్నారు. ఈసారి గెలిచిన టిఎంసి అభ్యర్థులు 29 మందిలో 38% మంది మహిళలు... మరిన్ని రాజకీయ పార్టీలు మహిళలకు అవకాశాలు కల్పిస్తే పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది. దురదృష్టవశాత్తు, అన్ని పార్టీలు మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులను విశ్వసించవు, అని ఆమె అన్నారు.

## పార్టీల వారీగా

లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళలు పోటీచేయగా... బీజేపీ అత్యధికంగా 69 మందిని బరిలోకి దింపింది. కాంగ్రెస్ 41 మంది మహిళలకు టికెట్లిచ్చింది. చట్టసభల్లో 33 శాతం సీట్లను రిజర్వు చేసే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందాక జరిగిన తొలి ఎన్నికలివి. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లు ఇంకా అమల్లోకి రాలేదు. బీజేపీ నుంచి హేమమాలిని, టీఎంసీ నుంచి మహువా మొయిత్రా, ఎన్సీపీ (ఎస్పీ) నుంచి సుప్రియా సూలే, ఎస్పీ నుంచి డింపుల్ యాదవ్‌లు తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.

## ఆంధ్ర ప్రదేశ్లో మహిళా ఎంపీలు



ఆంధ్రప్రదేశ్ నుంచి పార్లమెంటుకు ముగ్గురు మహిళా అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. లోక్సభ ఎన్నికలకు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నలుగురు, కాంగ్రెస్ ఇద్దరు, బీజేపీ ఇద్దరు, టీడీపీ ఒక మహిళా అభ్యర్థులను నిలబెట్టాయి. వీరిలో వైఎస్సార్సీపీ, బీజేపీ, టీడీపీ నుంచి ఒక్కో మహిళా అభ్యర్థి గెలుపొందారు. అరకు (ఎస్సీ) నియోజకవర్గం నుంచి వైఎస్సార్సీపీ నుంచి గుమ్మా తనూజా రాణి (4,77,005 ఓట్లు) బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత (4,26,425 ఓట్లు)పై విజయం సాధించారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి 7,01,131 ఓట్లతో వైఎస్సార్సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి (5,89,156 ఓట్లు)తో గెలుపొందారు.రాజమండ్రిలో వైఎస్సార్సీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ (4,87,376 ఓట్లు)పై బీజేపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి 7,26,515 ఓట్లతో గెలుపొందారు.

## తెలంగాణలో ఇద్దరు మహిళా ఎంపీలు



18వ లోక్ సభలో తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు ఎంపీలుగా గెలుపొందారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గెలుపొందారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య గెలుపొందారు. డీకే అరుణ గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. కడియం కావ్య మొదటిసారి రాజకీయ అరంగేట్రం చేసి ఎంపీగా గెలుపొందారు.

*విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181*

## కోహ్లి త్వరగా ఔటవ్వడం భారత్‌కు మంచిదే

టీ20 వరల్డ్ కప్ను భారత్ ఆల్రౌండ్ షోతో అదిరేలా ఆరంభించింది. న్యూయార్క్ వేదికగా నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐర్లాండ్తో జరిగిన మ్యాచ్లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మన బౌలర్ల ధాటికి 16 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. హార్దిక్ పాండ్య (3/27), బుమ్రా (2/6), అర్షదీప్ సింగ్ (2/35) సత్తాచాటారు. అనంతరం భారత్ 12.2 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ (52; 37 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం సాధించాడు. రిషభ్ పంత్ (36 నాటౌట్, 26 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. అయితే ఛేదనలో విరాట్ కోహ్లి ఆదిలోనే ఔటయ్యాడు. అయిదు బంతులు ఎదుర్కొని ఒక్క పరుగే చేసిన కోహ్లి మార్క్ అడైర్ బౌలింగ్లో వెనుదిరిగాడు. టీ20 ప్రపంచకప్ ఛేదనలో కోహ్లి త్వరగా ఔటవ్వడం ఇదే ప్రథమం. పొట్టి కప్లో ఛేజింగ్లో ఛేజ్ మాస్టర్కు మెరుగైన రికార్డు ఉంది. గత ఛేదనల్లో కోహ్లి 78, 36, 54, 57, 72, 23, 55, 82 పరుగులు సాధించాడు. అయితే పసికూన ఐర్లాండ్తో మ్యాచ్లో కోహ్లి తొందరగా ఔటవ్వడం భారత్కు మంచిదని సునీల్ గవాస్కర్ అన్నాడు. ఈ కసితో తర్వాత జరగనున్న పాకిస్థాన్ మ్యాచ్లో విరాట్ విధ్వంసం సృష్టిస్తాడని తెలిపాడు. తక్కువ స్కోరుకు ఔటైతే స్టార్ ప్లేయర్లు తర్వాతి మ్యాచ్లో భారీ స్కోరు సాధించేలా సన్నద్ధమవుతారని పేర్కొన్నాడు. "గ్రేట్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, స్టీవ్ స్మిత్, బాబర్ అజామ్, జో రూట్లను గమనించాను. వాళ్లు ఓ మ్యాచ్లో విఫలమైతే తర్వాతి మ్యాచ్లో తప్పక సత్తాచాటాలని ప్రయత్నిస్తుంటారు. రెట్టింపు పరుగులు చేయాలని చూస్తుంటారు. కాబట్టి ఐర్లాండ్తో జరిగిన మ్యాచ్లో కోహ్లి వికెట్ గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదు. తర్వాత పోరులో పాకిస్థాన్పై చెలరేగాలని కోహ్లి ఆలోచిస్తుంటాడు" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు.



# రష్యా టీనేజర్ సంచలనం

### సెమీస్‌కు బోపన్న జోడీ



44 ఏళ్ల వయసులోనూ భారత దిగ్గజ ప్లేయర్ రోహన్ బోపన్న సత్తాచాటుతున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్లో పురుషుల డబుల్స్లో ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్తో కలిసి సెమీఫైనల్స్కు దూసుకెళ్లాడు. క్వార్టర్ ఫైనల్స్లో బెల్జియం ద్వయం సాండర్-వీజెన్ను బోపన్న జోడీ 7-6 (7-3), 5-7, 6-1 తేడాతో చిత్తుచేసి ఘన విజయం సాధించింది. హోరాహోరీ సాగిన తొలి సెట్లో బోపన్న జోడీ టైబ్రేకర్లో నెగ్గింది. కానీ రెండో సెట్ను కోల్పోయింది. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థి పైచేయి సాధించే అవకాశాలు కల్పించింది. కానీ నిర్ణయాత్మక ఆఖరి సెట్లో బోపన్న ద్వయం అదరగొట్టింది. కాగా, పారిస్ ఒలింపిక్స్లో బోపన్న భారత ప్లేయర్ శ్రీరామ్ బాలాజీతో బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. అయితే మెక్సికో ఆటగాడితో ఫ్రెంచ్ ఓపెన్ ఆడిన శ్రీరామ్ మూడో రౌండ్లో బోపన్న-ఎబ్డెన్ చేతిలోనే ఓటమిపాలయ్యాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఉమెన్స్ సింగిల్స్లో సంచలనాలు నమోదయ్యాయి. రష్యా టీనేజర్ మిరా ఆంద్రీవా సెమీస్కు చేరింది. క్వార్టర్స్లో వరల్డ్ నంబర్2 ర్యాంకర్ సబలెంకా (బెలారస్)ను 6-7 (5-7), 6-4, 6-4 తేడాతో ఓడించింది. మరో క్వార్టర్ ఫైనల్లో స్టార్ ప్లేయర్ రిబాకినా (కజికిస్థాన్)కు పౌలీ (ఇటలీ) గట్టిషాక్ ఇచ్చింది. 6-2, 4-6, 6-4 తేడాతో రిబాకినాను ఓడించి సెమీఫైనల్స్కు చేరింది. కాగా, ఓ గ్రాండ్ స్లామ్ టోర్నీలో మిరా ఆంద్రీవా, పౌలీ సెమీస్కు చేరడం ఇదే ప్రథమం. మరోవైపు మెన్స్ సింగిల్స్లో స్పెయిన్ ప్లేయర్ అల్కరాస్ సెమీఫైనల్స్కు అర్హత సాధించాడు. గ్రీస్ ఆటగాడు సిట్సిపాస్పై 6-3, 7-6 (7-3), 6-4తో విజయం సాధించాడు. సెమీస్లో ప్రపంచ రెండో ర్యాంకర్ యానిక్ సినెర్ (ఇటలీ)తో తలపడనున్నాడు.




### తొలి రౌండ్‌లోనే

# సింధు ఓటమి

ఇండోనేషియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు చుక్కెదురైంది. తొలి రౌండ్లోనే ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. చైనీస్ తైపీ క్రీడాకారిణి వెన్ చి చేతిలో 15-21, 21-16, 14-21 తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ప్రపంచ 26వ ర్యాంకర్ వెన్ చి చేతిలో వరల్డ్ 12వ ర్యాంకర్ సింధుకు ఇదే తొలి పరాజయం. అంతకుముందు ఆడిన మూడు మ్యాచ్లో వెన్ చిని మట్టి కరిపించిన సింధు బుధవారం ఓటమిపాలైంది. తొలి గేమ్ను కోల్పోయిన సింధు రెండో గేమ్లో గొప్పగా పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్లో తడబడింది. అనవసరం తప్పిదాలతో మ్యాచ్ను కోల్పోయింది. 70 నిమిషాల పాటు సింధు-వెన్ చి ఫైట్ కొనసాగింది. మహిళల సింగిల్స్లో మరో భారత క్రీడాకారిణి ఓటమిపాలైంది. ఆకర్షి కశ్యప్ కూడా మొదటి రౌండ్లోనే ఇంటిముఖం పట్టింది. థాయ్లాండ్ షట్లర్ రచనోక్ చేతిలో 18-21, 6-21తో ఘోరపరాజయాన్ని చవిచూసింది.తొలి గేమ్లో గట్టి పోటీనిచ్చిన ఆకర్షి రెండో గేమ్లో ప్రత్యర్థికి దాసోహమైంది. మహిళల డబుల్స్లో భారత్ శుభారంభం చేసింది. అశ్వినీ పొన్నప్ప-తనీషా జోడీ ప్రిక్వార్టర్స్కు చేరింది. తొలి రౌండ్లో కెనడా జంట జాకీ డెంట్ - క్రిస్టల్ను అశ్వినీ-తనీషా ద్వయం 21-15, 21-15తో వరుస గేమ్లో చిత్తు చేసింది. కాగా, కొరియా జోడీ సో యోంగ్ కిమ్- హీ యోంగా కాంగ్ పై రుతు పర్ణ- శ్వేత పర్ణ 12-21, 9-21 తేడాతో ఓటమిపాలైంది.

### ఉత్కంఠ పోరులో ఉగాండ చరిత్రాత్మక విజయం



టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఉగాండ తొలి విజయాన్ని నమోదు చేసింది. గయానా వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో ఈ చారిత్రక గెలుపును సాధించింది. ఆల్రౌండ్ షోతో అదరగొట్టింది. అయితే పసికూనల పోరులో ఉగాండకు గెలుపు రుచి అంత సులువుగా దక్కలేదు. స్లో పిచ్పై సాగిన ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరులో అంతిమంగా పపువా న్యూగినియాపై ఉగాండ పైచేయి సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.1 ఓవర్లలో 77 పరుగులకు ఆలౌటైంది. హిరి హిరి (15; 19 బంతుల్లో, 2 ఫోర్లు), లెగా సియాక (12; 17 బంతుల్లో, 1 ఫోర్), కిప్లిన్ (12; 20 బంతుల్లో, 1 సిక్సర్) మినహా మిగిలనెవరూ రెండంకెల స్కోరు అందుకోలేదు.

# రిటైర్‌మెంట్ వయసులో సంచలన రికార్డు

ఉగాండ ప్లేయర్ ఫ్రాంక్ న్సుబుగా సంచలన రికార్డు నమోదు చేశాడు. 43 ఏళ్ల వయసులో చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్-2024లో అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డులకెక్కిన ఫ్రాంక్ చరిత్రలో నిలిచేలా అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేశాడు. గయనా వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో ఉగాండ మూడు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.1 ఓవర్లలో 77 పరుగులకు ఆలౌటైంది. హిరి హిరి (15; 19 బంతుల్లో, 2 ఫోర్లు), లెగా సియాక (12; 17 బంతుల్లో, 1 ఫోర్), కిప్లిన్ (12; 20 బంతుల్లో, 1 సిక్సర్) మినహా మిగిలనెవరూ రెండంకెల స్కోరు అందుకోలేదు. ఉగాండ బౌలర్లలో అల్పేష్ రంజానీ, కాస్మస్, జుమా మియాగీ, ఫ్రాంక్ న్సుబుగా తలో రెండు వికెట్లు తీశారు. 43 ఏళ్ల న్సుబుగా నాలుగు ఓవర్లలో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. రెండు ఓవర్లు మెయిడిన్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఇదే అత్యంత ఉత్తమ ఎకానమీ (1.00) బౌలింగ్ ఇదే. అంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా బౌలర్ బార్ట్మన్ (2.25) పేరిట ఉండేది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఛేదనలో ఉగాండ 18.2 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అయితే ఉగాండ ఆదిలోనే పీకల్లోతు కష్టాల్లో పడింది. 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. రియాజత్ అలీషా (33; 56 బంతుల్లో, 1 ఫోర్), జుమా మియాగీ (13; 16 బంతుల్లో)తో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించారు. వీరిద్దరు ఆరో వికెట్కు 35 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఉగాండకు ఇదే తొలి విజయం కావడం విశేషం. కాగా, ఉగాండ-పపువా న్యూ గినియా మ్యాచ్ ఓ అరుదైన రికార్డు నమోదుచేసింది. టీ20 వరల్డ్ కప్ మ్యాచ్లో అత్యంత తక్కువ రన్ రేటు నమోదైన మ్యాచ్గా రికార్డులకెక్కింది. ఈ మ్యాచ్లో 4.13 రనటుతో పరుగులు నమోదయ్యాయి.



# భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు భారీ అడ్డంకి




టీ20 వరల్డ్ కప్-2024ను భారత్ ఘనంగా ఆరంభించింది. న్యూయార్క్ వేదికగా నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో బుధవారం ఐర్లాండ్తో జరిగిన మ్యాచ్లో టీమిండియా ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మన బౌలర్ల ధాటికి 16 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. హార్దిక్ పాండ్య (3/27), బుమ్రా (2/6), అర్షదీప్ సింగ్ (2/35) సత్తాచాటారు. అనంతరం భారత్ 12.2 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ (52; 37 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం సాధించాడు. రిషభ్ పంత్ (36 నాటౌట్, 26 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. గ్రూప్-ఏలో భాగంగా భారత్ తదుపరి మ్యాచ్ను ఆదివారం పాకిస్థాన్తో ఆడనుంది. అయితే ఈ మ్యాచ్ వేదిక మార్చాలని డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. జూన్ 9న జరగాల్సిన భారత్-పాకిస్థాన్ మ్యాచ్కు నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియమే ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఇక్కడి డ్రాప్ ఇన్ పిచ్లపై అస్థిర బౌన్స్ లభిస్తుంది. బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు.

అంతేగాక బ్యాటర్లకు గాయాలవుతున్నాయి. ఐర్లాండ్తో జరిగిన మ్యాచ్లో రోహిత్ రిటైర్ హర్ట్గా వెనుదిరగడానికి పిచ్చే కారణం. అస్థిర బౌన్స్ వల్ల హిట్ మ్యాన్ భుజానికి గాయమైంది. ఈ నేపథ్యంలో న్యూయార్క్లోని పిచ్లు చాలా ప్రమాదకరమని మాజీ క్రికెటర్లు సైతం పేర్కొంటున్నారు. "అమెరికాలో క్రికెట్ను ప్రోత్సహించాలని భావిస్తున్నాం, కానీ ఈ పిచ్లు ఆటగాళ్లకు ఎంతో ప్రమాదం. ఈ పిచ్ కచ్చితంగా మంచిది కాదు" అని ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. ప్రముఖ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందిస్తూ.. "పిచ్లకు ఏమైనా చేయండి. ఇలాంటి దానిపై భారత్-పాక్ మ్యాచ్ను ఊహించుకోవడం కష్టం" అని అన్నాడు. అస్థిర బౌన్స్ లభిస్తూ, ఆటగాళ్లకు ప్రమాదకరంగా పిచ్ ఉంటే అంపైర్లు మ్యాచ్ను రద్దు చేసే అవకాశాలు ఉంటాయి. ఇటీవల బిగ్ బాష్ లీగ్లో ఓ మ్యాచ్ను పిచ్ కారణంగానే రద్దు చేసిన విషయం తెలిసిందే.

గిలాంగ్ లోని సైమండ్స్ స్టేడియంలో మెల్బోర్న్ రెనిగేడ్స్ - పెర్త్ స్కార్చర్స్ మధ్య జరిగిన మ్యాచ్ 6.5 ఓవర్ల అనంతరం రద్దు చేస్తూ ప్రకటించారు.

భారత్-పాక్ మ్యాచ్లోనూ ఇలాంటి ఘటనే జరుగుతుందేమో అని అభిమానులు టెన్షన్ పడుతున్నారు. అయితే ఈ హైవోల్టేజ్ మ్యాచ్కు ఇప్పటివరకు ఉపయోగించని పిచ్ను ఉపయోగించనున్నారు. అది ఎలా సహకరిస్తుందో తెలియాలంటే ఆదివారం వరకు ఎదురుచూడాల్సిందే.

# డకౌట్ల రారాజుగా మాక్స్‌వెల్




ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్వెల్ ఐపీఎల్లో తన చెత్త ఫామ్ను టీ20 వరల్డ్ కప్లోనూ కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్-2024లో మాక్సీ దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ సీజన్లో అయిదు సగటుతో 52 పరుగులే చేశాడు. పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించిన మాక్స్వెల్ను ఆర్సీబీ అయిష్టంగానే తుదిజట్టులో కొనసాగించింది. ఒంటిచేత్తో మ్యాచ్ను మలుపుతిప్పే సామర్థ్యం ఉన్న అతడు కాసేపు క్రీజులో ఉన్నా జట్టుకు ప్రయోజనకరమే అని భావించి బరిలోకి దించింది. కానీ ఒక్క మ్యాచ్లో కూడా అంచనాలు అందుకోలేకపోయాడు. అయితే ఆర్సీబీ తరఫున విఫలమవైనా ఆస్ట్రేలియా కోసం మాక్సీ చెలరేగి ఆడుతాడని భావించారంతా. కానీ అతడు మరోసారి అంచనాలను తలకిందులు చేశాడు. బార్బడోస్ వేదికగా గురువారం ఒమన్తో జరిగిన గ్రూప్-బీ మ్యాచ్లో ఖాతా తెరవకముందే పెవిలియన్కు చేరాడు. ఒక్క బంతే ఎదుర్కొని గోల్డెన్ డకౌటయ్యాడు. దీంతో కలిపి గత పది ఇన్నింగ్స్లో మాక్సీ పది సార్లు డకౌటవ్వడం గమనార్హం. అయితే ఈ క్రమంలో మాక్స్వెల్ చెత్త రికార్డు నమోదు చేశాడు.

మెన్స్ టీ20 క్రికెట్లో అత్యధిక సార్లు డకౌటైన నాలుగో బ్యాటర్గా నిలిచాడు. ఈ జాబితాలో సునీల్ నరైన్ (44), అలెక్స్ హేల్స్ (43), రషీద్ ఖాన్ (33), గ్లెన్ మాక్స్వెల్ (33), పాల్ స్టిర్లింగ్ (32) టాప్-5లో ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌటైన చెత్త రికార్డు మాక్స్వెల్ పేరిట ఉన్న విషయం తెలిసిందే. లీగ్లో మాక్సీ 18 సార్లు డకౌటయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఒమన్పై ఆస్ట్రేలియా 39 పరుగుల తేడాతో గెలిచింది. ఆల్రౌండ్ షోతో సత్తాచాటిన మార్కస్ స్టోయినిస్ (67 నాటౌట్; 36 బంతుల్లో, 2 ఫోర్లు, 6 సిక్సర్లు), (3-0-19-3)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 164 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (56; 51 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్), స్టొయినిస్ అర్ధశతకాలు సాధించారు. మెహ్రాన్ ఖాన్ రెండు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో 20 ఓవర్లలో ఒమన్ తొమ్మిది వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేసింది. అయాన్ ఖాన్ (36; 30 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్.

### 18వ లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న కొత్త సభ్యుల ప్రొఫైల్స్




### ఓటు షేర్ ఇలా...

**లోక్‌సభ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు చాలా రాష్ట్రాల్లో జాతీయ పార్టీల ఓట్లను తమ వైపు తిప్పుకున్నట్టే కనిపించింది. తమిళనాడు, హర్యానా వంటి రాష్ట్రాల్లో సీట్లు గెలవనప్పటికీ కొన్ని పార్టీలు ఓట్ల వాటాను పొందాయి. మరోవైపు, కర్ణాటకలో ఎక్కువ సీట్లు గెలుచుకున్నప్పటికీ జేడీ(ఎస్) ఓట్ల శాతం తగ్గటం గమనార్హం**



సూర్య
cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
7 జూన్ 2024



# "భజే వాయు వేగం" మా అందరి నమ్మకాన్ని నిలబెట్టింది థ్యాంక్స్ మీట్ లో హీరో కార్తికేయ

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. రీసెంట్‌గా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "భజే వాయు వేగం" సినిమా అన్ని చోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం



హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ "భజే వాయు వేగం" సినిమా నాకు హీరోగా ఎంతో సంతృప్తినిచ్చింది. ఎలాంటి సినిమా చేయాలి అని అర్థం కాని టైమ్‌లో డైరెక్టర్ ప్రశాంత్ నాకు దారి చూపించడంతో పాటు విజయం అనే టార్చిలైట్ ఇచ్చాడు. ఏడాది టైమ్‌లో రెండో సక్సెస్ అందుకున్నా. బెదురులంక తర్వాత "భజే వాయు వేగం" విజయాన్ని ఇచ్చింది.

# మనమే గ్రేట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ శర్వా పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ

ఛార్మింగ్ స్టార్ శర్వా తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే' తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్7న థియే



టర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ శర్వాకు 'ఛార్మింగ్ స్టార్' టైటిల్ ఇచ్చారు. ఈ మేరకు రూపొందించిన స్పెషల్ వీడియోను ఈవెంట్‌లో ప్రజెంట్ చేశారు. గ్రాండ్‌గా జరిగిన ఈ వేడుకలో స్టార్ డైరెక్టర్స్ మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేష్, కిషోర్ తిరుమల అతిథులుగా పాల్గొన్నారు. సినిమాలను వదిలేయబోతోందా? ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది. ఈ వార్తలు గనుక నిజమైతే ఆమె చివరి సినిమా ఇదే కాబోతోంది. మరి ఆ మూవీ ఏంటి అనే విషయంపై ఓ లుక్కేద్దాం పదండి. కంగనా రనౌత్ 'గ్యాంగ్‌స్టర్'తో తెరంగేట్రం చేసి ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలలో నటించింది. 15 ఏళ్ల కెరీర్‌లో కంగనా 40 సినిమాల్లో నటించింది. ఇప్పటి వరకు 4 జాతీయ అవార్డులు అందుకుంది. అయితే ఎంపీ అయిన తర్వాత కూడా కంగనా మరికొందరు తారల మాదిరిగా బాలీవుడ్‌లో యాక్టివ్‌గా ఉంటుందా లేక ఫుల్‌టైమ్ పొలిటీషియన్‌గా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.




# 'రక్షణ' ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రియలిస్టిక్ అప్రోచ్‌తో తీశాను.. ప్రణదీప్ ఠాకోర్

పారిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'రక్షణ'. పాయల్ రాజ్‌పుత్ మెయిన్ లీడ్‌గా నటించిన ఈ చిత్రం జూన్ 7న విడుదల కాబోతోంది. ఇప్పటికే రక్షణ టీజర్, ట్రైలర్‌లు ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..'రక్షణ' సినిమా మొత్తం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. బాధితుల కోసం పోరాడే పాత్ర, వారిని రక్షించే కారెక్టర్ కాబట్టి.. సినిమాకు రక్షణ అనే టైటిల్ పెట్టాం. దాని కంటే ముందు రక్షక్ అని తెలంగాణ పోలీసుల వాహనాల పేర్లను కూడా అనుకున్నాం. చివరకు రక్షణ టైటిల్‌ను ఫిక్స్ చేశాం. పూర్తిగా రియలిస్టిక్ అప్రోచ్‌లో సినిమా ఉంటుంది. కథ రాస్తున్నప్పుడు ఎవ్వరినీ దృష్టిలో పెట్టుకోలేదు. అలా ఓ కారెక్టర్‌ను అనుకుని కథను రాసుకుంటూ వచ్చాను. పోలీస్ పాత్రకు తగ్గ ఫిజిక్ ఉండాలని అనుకున్నాను. ఆ టైంలో ఆర్‌ఎక్స్ 100 వచ్చింది. ఆమెకు ఈ పాత్ర బాగుంటుందని అనుకున్నాం. అప్రోచ్ అయ్యాం. ఆమెకు కథ బాగా నచ్చింది. అలా సినిమా స్టార్ట్ అయింది. ఈ సినిమా షూటింగ్ మొత్తంగా 57 రోజులు జరిగింది. అందులో పాయల్ గారిది 47 రోజుల పాటు షూట్ జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఆమె ప్రమోషన్స్‌కి రావాలి. ప్రమోషన్స్‌కి వచ్చాక బ్యాలెన్స్ అమౌంట్ ఆరు లక్షలు ఇస్తామని చెప్పాను. మంగళవారం తరువాత ఈ మూవీని ప్రమోట్ చేయాల్సింది. కానీ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. ఈ సినిమాకు ఆమె మాత్రమే ముఖ్యం. నేను ఓ కొత్త దర్శక నిర్మాతని. నన్ను ఎవ్వరూ చూడరు. నా మాటలు ఎవ్వరూ వినరు. కాబట్టి ఆమె రావాల్సిందే అని ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేశాను. 20 లక్షలు ఇస్తే వర్చువల్‌గా ప్రమోట్ చేస్తారని ఆమె మేనేజర్ సౌరభ్ ధింగ్రా చెప్పారు. పాయల్ తన పాత్రలో అద్భుతంగా నటించారు. ఈ వివాదం పక్కన పెడితే.. ఆమె ప్రమోషన్స్‌కి రాకపోయినా ఆమెకు ఇవ్వాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ ఇచ్చేస్తాను. నాకు నా కథ, నా సినిమా మీద నమ్మకం ఉంది. నాకు మంచి డిస్ట్రిబ్యూటర్లు దొరికారు. సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నాను. పాయల్ రాజ్‌పుత్‌కు ఉన్న ఇమేజ్ వేరు.. చేస్తున్న సినిమా వేరు.. అని చాలా మంది అన్నారు. కానీ కొత్త కొత్త పాత్రలు చేసినప్పుడే హీరో హీరోయిన్లను జనాలు ఆధరిస్తుంటారు. అందుకే పాయల్ ఈ పాత్రకు బాగుంటుందని అనుకున్నాను. ఆమె అద్భుతంగా నటించారు.



# "సత్యభామ" లో కొత్త కాజల్ ను చూస్తారు - శశికిరణ్ తిక్క

'గూఢచారి', 'మేజర్' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు శశికిరణ్ తిక్క. ఆయన ప్రెజెంటర్, స్క్రీన్ ప్లే రైటర్‌గా వర్క్ చేసిన మూవీ "సత్యభామ". 'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా అవురమ్ ఆర్ట్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మించింది. శ్రీనివాసరావు తక్కలపల్లి, బాబీ తిక్క ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించారు. "సత్యభామ" సినిమాకు సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. రేపు ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న నేపథ్యంలో మూవీ హైలైట్స్ తెలిపారు చిత్ర సమర్పకులు, స్క్రీన్ ప్లే రైటర్ శశికిరణ్ తిక్క. నిన్న "సత్యభామ" సినిమా ప్రీమియర్స్ వేశాం. చూసిన వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. యూకేలో ఉండే మా మిత్రులు రమేశ్, ప్రశాంత్ చెప్పిన కథతో ఈ సినిమా జర్నీ మొదలైంది. ఆ పాయింట్ నచ్చి నేను, దర్శకుడు సుమన్ డెవలప్ చేశాం. అప్పుడు మేజర్ సినిమా జరుగుతోంది. అది పూర్తయ్యాక సెట్స్ మీదకు తీసుకెళ్లాలని అనుకున్నాం. కాజల్‌గారికి "సత్యభామ" కథ చెప్తే ఆమెకు వెంటనే నచ్చింది. అలా ప్రాజెక్ట్ బిగిన్ అయ్యింది. నాకు దర్శకుడిగా చేయాల్సిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. నా స్క్రిప్ట్స్ ప్రిపేర్ చేసుకుంటున్నాను. అందుకే "సత్యభామ" సినిమాకు దర్శకత్వం వహించలేదు. పైగా మా అవురమ్ ఆర్ట్స్ పై మరిన్ని మూవీస్ చేయాలనుకుంటున్నాం. కాను ప్రొడ్యూసర్‌గా అనుభవం కావాలి. డైరెక్షన్ ప్రొడక్షన్ తో పాటు ఎడిటింగ్ కూడా చేయాలని ఉంది. మూవీ ప్రెజెంటర్ గా సినిమా మేకింగ్ లో మరో కోణాన్ని చూశాను. దర్శకుడిగా నేను ప్రొడక్షన్ కాస్ట్ ను చెప్పినంతలో చేస్తాననే పేరుంది. ఇప్పుడు "సత్యభామ" నిర్మాత అనుభవాలు ఎలా ఉంటాయో తెలిసింది. ఓవరాల్‌గా ప్రొడక్షన్ సైడ్ చాలా విషయాలు నేర్చుకున్నాను. సినిమా మేకింగ్‌ను వైడ్ యాంగిల్ నుంచి తెలుసుకున్నా. దర్శకత్వం అమ్మలాంటి పని అయితే నిర్మాతగా ఉండటం నాన్న లాంటి బాధ్యత. కాజల్ గారు వెరీ యాక్టివ్. ఆమె అలసిపోయి ఉండటం ఎప్పుడూ చూడలేదు. షూటింగ్ టైమ్ లో ఆమె ఎనర్జీ మా అందరికీ ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది.



# వాల్ పెయింటింగ్స్ తో డిఫరెంట్ గా 'అరి'

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. 'అరి' మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో డిఫరెంట్ గా మూవీ ప్రమోషన్స్ బిగిన్ చేసింది 'అరి' మూవీ టీమ్. వాల్ పెయింటింగ్స్ తో లోకల్ ఆడియెన్స్ కు బాగా మూవీ రీచ్ అయ్యేలా ప్రచారం ప్రారంభించారు.








# గుడ్డు కావాలా నాయనా?

తెలుగు ప్రేక్షకులకు చిలసౌ సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రుహానీ శర్మ. ఈ అమ్మడు తమిళ చిత్రం తో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమా కంటే కూడా చిలసౌ వల్ల ఎక్కువ గుర్తింపును మరియు స్టార్‌డమ్‌ను దక్కించుకోవడంతో టాలీవుడ్‌లో పలు ఆఫర్లు సొంతం చేసుకుంది. 'హిట్' మూవీలో ఈ అమ్మడు పోషించిన పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. అంతే కాకుండా ఆ తర్వాత నటించిన కొన్ని సినిమాలు కూడా ఈ అమ్మడికి మంచి ఇమేజ్ ను తెచ్చి పెట్టాయి. అయితే కమర్షియల్ హిట్స్ పడక పోవ డంతో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు సొంతం చేసుకోలేక పోతుంది. తాజాగా ఈ అమ్మడు బ్లాక్ ఔట్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా లో రుహానీ శర్మ ను గ్లామర్ పాత్రలో చూడబోతున్నట్లుగా ఫస్ట్ లుక్ చూస్తే అర్థం అవుతుంది. క్లీ వేజ్ షో తో గుడ్డు కావాలా నాయనా అన్నట్లుగా ఫోజ్ ఇచ్చిన రుహానీ శర్మ యొక్క ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# యవమ్ ట్రైలర్ లాంచ్



హీరోయిన్ చాందిని చైదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ సినిమా ట్రైలర్‌ని డైన మిక్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా. చాందిని చౌదరి మాట్లాడుతూ: ముందుగా మీడియాకి థాంక్స్, ట్రైలర్ చూపించగానే డైరెక్టర్ అనిల్ రావిపూడిగారు చాలా అయ్యి లాంచ్ చేసినం దుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను, 'యేవమ్' అనేది మంచి క్రైమ్ థ్రిల్లర్ సినిమా. జూన్ 14న రిలీజ్ అవుతుంది. నేను మొదటి సారి పోలీస్ ఆఫీసర్ రోల్ చేస్తున్నాను, సైకలాజికల్ ఎమోషన్స్ చాలా ఉంటాయి. ఏ సినిమా అయినా ప్రేక్షకులు చూస్తున్న ప్పుడు కొన్ని కొన్ని పాయింట్స్ ప్రీడిక్ట్ చేస్తారు. కాని ఈ సిని మాలో వాళ్ళు ఏం అనుకున్నా దానికి పూర్తి భిన్నంగా అవు తుంది. అవ్వన్నీ ప్రేక్షకులకి చాలా హై ఇస్తాయి, కథ వికారాబాద్‌లో జరుగుతుంది, తెలంగాణ కల్చర్ కి సంబంధించిన ఎలెమెంట్స్ కూడా ఉంటాయి.



# లవ్,మౌళి అందరికి కొత్త అనుభూతినిస్తుంది

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ కనిపించబోతున్న చిత్రం 'లవ్,మౌళి'. ఈ విభిన్న మైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్. రాజమౌళి శిష్యుడు అవ నీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా... నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్ని షియన్స్‌కి అడ్డాగా మారిన సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీ వల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను హీరో నవదీప్ మీడియాతో పంచుకున్నాడు ఆ విశేషాలివి.. నా కెరీర్ ప్రారంభ మైనప్పుడు.. మంచి జెట్‌స్పీడులో వెళ్లింది. వరుసగా చేసుకూంటూ వెళ్లాను. ఆ తరువాత అన్ని తరహా పాత్రలు చేశాను. ఇప్పుడు జనాల నా గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకున్నాను. వాళ్లు నా గురించి ఆలోచించే తరహాలో మార్పు వున్నప్పుడు మనం కూడా మరాలి అనిపించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.